PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 141, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 12 - జూలై - 2026 , వెల రూ.5/-

## భూకంపం మిగిల్చిన విషాదం..3,889 మంది మృతి

- రెండు వారాల క్రితం వెనిజువెలాలో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.
- ఈ విధ్వంసం కారణంగా మృతిచెందిన వారి సంఖ్య 3,889కు చేరుకుంది. దాదాపు 17 వేల మందికి పైగా గాయాలయ్యాయి



రెండు వారాల క్రితం వెనిజువెలాలో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ విధ్వంసం కారణంగా మృతిచెందిన వారి సంఖ్య 3,889కు చేరుకుంది. మిగతా 2లో

### వైసీపీ నేతలు వికృత శైలిని ఎంచుకున్నారు..


## వాళ్ల ట్రాప్‌లో పడొద్దు

**చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం**

**అభ్యంతరకర వ్యాఖ్యలను ఉపేక్షించొద్దు**

**కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశం**

- ★సోషల్ మీడియాలో అభ్యంతరకర వీడియోలు, పోస్టులపై మంత్రుల ఆగ్రహం
- ★ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశంలో సోషల్ మీడియా వేదికగా సాగుతున్న అసత్య ప్రచారాలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది.
- ★డిజిటల్ వేదికల్లో ప్రభుత్వంపై, కూటమి నేతలపై వస్తున్న అభ్యంతరకర వీడియోలు, పోస్టులపై సమావేశంలో మంత్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ★భావ ప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూనే.. హద్దులు మీరి అసత్యాలు వక్రీకరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను మంత్రిమండలి ఆదేశించింది.
- ★సోషల్ మీడియా సైబర్ నేరాల నియంత్రణకు వెంటనే ఒక ప్రత్యేక 'టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేయాలని, అవసరమైతే నిపుణులను బయటి నుంచి తీసుకోవాలని సూచించింది.
- ★ఈ కేసులలో ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కొత్తగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించుకోవాలని స్పష్టం చేసింది.



ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశంలో సోషల్ మీడియా వేదికగా సాగుతున్న అసత్య ప్రచారాలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. డిజిటల్ వేదికల్లో ప్రభుత్వంపై, కూటమి నేతలపై వస్తున్న అభ్యంతరకర వీడియోలు, పోస్టులపై సమావేశంలో మంత్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.భావ ప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూనే.. హద్దులు మీరి అసత్యాలు వక్రీకరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను మంత్రిమండలి ఆదేశించింది. మిగతా 2లో

### స్నాతకోత్సవాన్ని ఇతర జిల్లాలో

## నిర్వహించడం సముచితం కాదు.

ఏపీ గవర్నర్‌కు బొత్స లేఖ..

విజయనగరం జిల్లాలోని జేఎన్‌టీయూ గురజాడ తొలి స్నాతకోత్సవాన్ని అదే జిల్లాలో నిర్వహించాలని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఏపీ గవర్నర్ కు లేఖ రాశారు. స్నాతకోత్సవాన్ని విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించడం వల్ల విజయనగరం జిల్లా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, నిరసనలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు



అమరావతి : విజయనగరం జిల్లాలోని జేఎన్‌టీయూ గురజాడ తొలి స్నాతకోత్సవాన్ని అదే జిల్లాలో నిర్వహించాలని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఏపీ గవర్నర్ కు లేఖ రాశారు. స్నాతకోత్సవాన్ని విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించడం వల్ల విజయనగరం జిల్లా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, నిరసనలు వ్యక్తమవుతున్నా యని పేర్కొన్నారుఈ నిర్ణయం వల్ల జిల్లా ప్రజల గౌరవం, ఆనందం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. విజయనగర ప్రజల అభిప్రాయాలను మిగతా 2లో

### రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు

## వైసీపీ కుట్రలు పన్నుతోంది



- ❄హిందుత్వంపై కొందరు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్న విజయ్
- ❄పవన్ ను జడ శ్రవణ్ టార్గెట్ చేయడం వెనుక తాడేపల్లి పెద్దలు ఉన్నారని ఆరోపణ
- ❄జడ శ్రవణ్, రావణ్, ప్రకాశ్ రాజ్ పెయిడ్ ఆర్టిస్టులని విమర్శ
- ❄ప్రశ్న రావణ్, ప్రకాశ్ రాజ్, జడ శ్రవణ్‌లు పెయిడ్ ఆర్టిస్ట్‌లు: జనసేన ఎమ్మెల్యే

ఆంధ్రప్రదేశ్‌లో మతాల మధ్య చిచ్చుపెట్టి, అలజడులు సృష్టించేందుకు వైసీపీ తెరవెనుక పెద్ద ఎత్తున కుట్రలు పన్నుతోందని జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ ఆడుతున్న మిగతా 2లో

## అమరావతి అప్పుల ప్రాజెక్ట్



- ⏩ఏపీ రాజధానిఅమరావతి నిర్మాణ ఖర్చులపై మాజీ మంత్రి సాకే శైలజానాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ⏩అక్కడ నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల అసలు వ్యయం ఎంతో ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.
- ⏩రాజధానిలో వరదలుమాత్రమే కాకుండా, అవినీతి ప్రవాహం కూడా సాగుతోందని ఆయన ఆరోపించారు.

ఏపీ రాజధానిఅమరావతి నిర్మాణ ఖర్చులపై మాజీ మంత్రి సాకే శైలజానాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్కడ నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల అసలు వ్యయం ఎంతో ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజధానిలో వరదలుమాత్రమే కాకుండా, మిగతా 2లో

## మహిళలు, బాలికలను కించపరిచే పోస్టులను సహించం



- ❖రాష్ట్రంలో సోషల్ మీడియా దుర్వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని, దీనిపై మంత్రివర్గం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.
- ❖ కేబినెట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో సోషల్ మీడియా దుర్వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని, దీనిపై మంత్రివర్గం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. కేబినెట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు,మిగతా 2లో

### పుంగనూరులో ఈవీ క్లస్టర్..

## ప్రతి 30 కి.మీ.కు ఛార్జింగ్ స్టేషన్

**నాయుడుపేటలో షిన్‌హ్యూప్ భారీ పెట్టుబడి**

**ఈ ప్లాంట్ ద్వారా 2,170 మందికి ఉద్యోగ అవకాశాలు**

- ➢ఏపీలో ఆటోమోటివ్, ఈవీ ఎకోసిస్టమ్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- ➢పుంగనూరులో ఈవీ క్లస్టర్, గ్రీన్ కారిడార్లలో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు
- ➢కొరియా సంస్థల కోసం ప్రత్యేకంగా రెండు ఆటో కాంపోనెంట్ పార్కులు
- ➢కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీలో రేర్ ఎర్త్ కారిడార్ నిర్మాణం
- ➢సియోల్‌లో కొరియా ఆటో పరిశ్రమ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ భేటీ
- ➢ఏపీలో పెట్టుబడులకు కొరియా సంస్థల సానుకూలత.. మంత్రి లోకేశ్ పర్యటన సఫలం
- ➢నాయుడుపేటలో రూ.1,595 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేయనున్న షిన్‌హ్యూప్
- ➢శ్రీసిటీలో ఈవీ విడిభాగాల యూనిట్ ఏర్పాటు చేయాలని మోటివ్‌లింక్‌కు విజ్ఞప్తి
- ➢ఏపీలో ఎండ్-టు-ఎండ్ పీసీబీ క్లస్టర్ ఏర్పాటుకు సహకరించాలని కోరిన లోకేశ్



ఆంధ్రప్రదేశ్‌ను ఆటోమోటివ్, ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) రంగంలో దేశానికే హబ్‌గా మార్చేందుకు పటిష్టమైన ప్రణాళికలతో ముందుకెళుతున్నామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన "సుస్థిర ఎలక్ట్రిక్ మొబిలిటీ మిగతా 2లో

## వారు నన్ను చంపేయవచ్చు, అయినా బంగ్లాదేశ్ వెళ్తా

- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన ప్రకటన చేశారు.
- 2024లో హింసాత్మక నిరసనల సమయంలో ఆమె భారత్‌కు పారిపోయి వచ్చారు.



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన ప్రకటన చేశారు. 2024లో హింసాత్మక నిరసనల సమయంలో ఆమె భారత్‌కు పారిపోయి వచ్చారు. అప్పటి నుంచి ఇక్కడే ఆశ్రయం పొందుతున్నారు.ఇదిలా ఉంటే, 2026 డిసెంబర్‌లో మిగతా 2లో



ఆరోజు పోలీసులే నన్ను తప్పుదోవ పట్టించారు..

## అది పక్కా కుట్ర

- ⌘కరూర్ తొక్కిసలాట తర్వాత తొలిసారి ఆ జిల్లాకు సీఎం విజయ్
- ⌘ఘటనకు డీఎంకే, పోలీసులే కారణమంటూ తీవ్ర ఆరోపణలు
- ⌘నన్ను తప్పుదోవ పట్టించారని, ఇది ఒక కుట్ర అని వ్యాఖ్య

గతేడాది సెప్టెంబర్‌లో 41 మంది మృతికి కారణమైన కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత తమిళనాడు ముఖ్యమంత్రి మిగతా 2లో

## మన ఓట్లను తొలగించేందుకు రకరకాల కుట్రలు జరిగే అవకాశం ఉంది

**మన ఓట్లను కాపాడుకోవడం అత్యంత కీలకం: సజ్జల**

- ఎస్ఐఆర్ ప్రక్రియ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కీలక నేతలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.
- ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలతో నిర్వహించిన ఈ టెలి కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ, బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల అవగాహన, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా పోరాటాల అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు.



ఎస్ఐఆర్ ప్రక్రియ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కీలక నేతలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలతో మిగతా 2లో

### నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి..

## జనసేన నేతలకు పవన్ దిశానిర్దేశం

**నవంబరు లోపే స్థానిక ఎన్నికలు**

- జనసేన నేతలకు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.
- జనసేన పార్టీ కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో చేపట్టడం తక్షణ కర్తవ్యమని స్పష్టం చేశారు.
- పార్టీ నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులంతా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు



జనసేన నేతలకు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. జనసేన పార్టీ కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో చేపట్టడం తక్షణ కర్తవ్యమని స్పష్టం చేశారు. రాత్రి పవన్ విజయవాడలో పార్టీ పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, మిగతా 2లో

## హరితహారానికి త్రివేణి శ్రీకారం ఏ 2026




ఖమ్మం, నేటి శుభోదయ ::: "ఈరోజు ఒక మొక్క నాటుదాం, రేపటి భవిష్యత్తును కాపాడుదాం" అనే సందేశంతో త్రివేణి టాలెంట్ స్కూల్స్ ఆధ్వర్యంలో వనమహోత్సవం--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలుపుతూ, తమ విద్యార్థులు పాఠశాల ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించారని,ఈ వనమహోత్సవం భూమాతను సంరక్షించే మహోన్నత ఉద్యమమని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఇళ్లు, పాఠశాలలు, కార్యాలయాలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు.పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఎల్ నినో ప్రభావం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల కారణంగా వర్షపాతం తగ్గి ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితులను అధిగమించి భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్,ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయలు, విద్యార్థినీ-విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కృషి ఫలితంగా 100 ఎం బి బి ఏస్ సీట్లు - కేఎన్ఆర్..!!



( నేటి శుభోదయ జులై : 12 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2026-27 విద్యా సంవత్సరానికి 100 ఎం బి బి ఎస్ సీట్లు పెంపుకి న్ ఎం సీ అనుమతించిన సందర్భంగా సీట్ల పెంపుకి విశేషంగా కృషి చేసిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి బిజెపి ఆంధ్ర రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా.కరణంరెడ్డి నరసింగరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో 75 సీట్లు మరియు నెల్లూరు ఏ సీ ఎస్ ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 25 ఎం బి బి ఏస్ సీట్లు పెరిగాయని అన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు సువర్ణావకాశం లభిస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని అన్నారు. 1620 కోట్లతో మంగళగిరి ఎయిమ్స్ ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిందని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న 12 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి నిధుల కొరత రావడంతో కేంద్ర ప్రభుత్వం వైభిలిటీ గ్యాప్ ఫండింగ్ పథకం ద్వారా బారీ మద్దతు ప్రకటించిందని ఎనభై శాతం వరకు సహాయం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి ధన్యవాదాలు తెలిపారు.

## 'సర్వజ్ఞ' లో ఘనంగా పాఠశాల ఎన్నికలు




ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం నగరంలో గల వీడిఓస్ కాలనీ లోని సర్వజ్ఞ పాఠశాలలో పాఠశాల ఎన్నికలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించిన పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ముగిశాయి.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం ఎంతో అవసరమని, ఓటు హక్కు ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడానికే ఈ ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. గెలిచిన ప్రతి లీడర్ పాఠశాల క్రమశిక్షణకు, తోటి విద్యార్థుల ప్రగతికి బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన లీడర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పదవులు అనేవి కేవలం హోదా కోసం కాదని, బాధ్యతతో కూడుకున్నవని గుర్తుచేశారు. పాఠశాల కీర్తి ప్రతిష్టలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఈ నూతన క్యాబినెట్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామాలయం ధ్వజస్తంభ ఏర్పాటుకు రామసేన అధ్యక్షులు 'కంబాల శ్రీనివాసరావు' రూ. లక్ష విరాళం..!!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఏలూరు జిల్లా, పోలవరం గ్రామంలోని జ్ఞాన దుర్గా గణపతి రామాలయం ధ్వజస్తంభ ఏర్పాటుకు, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు 1,00,000 (లక్ష రూపాయలు) విరాళం అందించారు. పోలవరం గ్రామానికి చెందిన మహిళా భక్తులు గ్రామంలో రామాలయం వద్ద ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అందుకు ఆర్థిక సహకారం అందించాలని కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి కోరారు. స్పందించిన ఆయన ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ. లక్ష విరాళాన్ని ప్రకటించి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లోని దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా మాత్రమే కాకుండా సామాజిక ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన అందించిన విరాళం ధ్వజస్తంభ నిర్మాణ పనులకు ఎంతోగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ఆయన నిరంతరం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాడ వెంకన్న దొర, ఉంగరాల మణిరత్నం, నాగ రమేష్, దేశాల నరేష్, తాటికొండ సురేష్, మండే గౌతమ్, కాకర దుర్గారావు, మహిళా భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి

**: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- మార్చి 2027 నాటికి మూడు విడతల్లో పూర్తి చేయాలని ఆదేశం**

**సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి**

**- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖ మంత్రి స్పష్టీకరణ**




ఖమ్మం, నేటి శుభోదయ ::: భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ఖమ్మం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ సమీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, అయితే చట్టం అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని అంగీకరించారు. భూ భారతి సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని, శుక్రవారమే ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తుచేశారు.

**- మార్చి 2027 నాటికి మూడు విడతల్లో**

రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతల్లో భూ రీ-సర్వేను పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, దీనిపై ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని మంత్రి తెలిపారు. తొలి విడతలో భాగంగా ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు చెప్పారు. ఇందుకోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అయితే వీరికి ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 కలిపి మొత్తం రూ.60 అందజేస్తామని, విధుల్లో చేరని వారికి గడువిచ్చి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు.

**- సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణపై ఆరా**

ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ.. అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని మంత్రి పేర్కొన్నారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి, నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, ఒక సర్వే నంబరులో కొంత భూమిని ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత (22ఏ) జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

**- గుడిసెల్లో నివసించే వారికే తొలి ప్రాధాన్యం**

మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేయాలని, ఇందులో గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రానున్న ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా విద్యాశాఖ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.



## శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వేంకటరమణ చౌదరి చేతుల మీదుగా సాగునీరు విడుదల..!!

**- 3000 వేల ఎకరాలకు రైతు సంక్షేమమే ధ్యేయంగా కాటవరం ఎత్తిపోతల పథకం సాగునీటి విడుదల కార్యక్రమం..!!**

**- పసిడి పంటలకు జలకళ.. అన్నదాతల ముఖాల్లో ఆనందం..!**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గ అన్నదాతలను ఆదుకునేందుకు, పంట పొలాలకు జలకళను తీసుకువస్తూ కాటవరం ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి విడుదల కార్యక్రమం శనివారం వేడుకగా నిర్వహించారు. రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వేంకటరమణ చౌదరి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి స్విచ్ ఆన్ చేయడం ద్వారా లాంఛనంగా సాగునీటిని అధికారికంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. 'రాజానగరం నియోజకవర్గంలోని అన్నదాతలు నీటి ఎద్దడితో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, పంటలు సాగు చేసుకునేందుకు సకాలంలో నీరందించాలని మేము కట్టుబడి ఉన్నాం. అందులో భాగంగానే నేడు కాటవరం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేయడం జరిగింది. పసిడి పంటలు పండించే మన రైతన్నల ముఖాల్లో ఆనందం చూడటమే మా లక్ష్యం' అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఈ నీటి విడుదల ద్వారా నియోజకవర్గంలోని సీతానగరం మండలాల పరిధిలో సుమారు 3,000 ఎకరాల సాగుభూమికి సమృద్ధిగా సాగునీరు అందనుందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు వెల్లడించారు. రైతులు ఈ నీటిని సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధికి, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు. రుడా చైర్మన్ వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ.. రైతుల కళ్ళల్లో కుటుంబాలలో ఆనందాన్ని నింపడానికి కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు.సకాలంలో నీటిని విడుదల చేసినందుకు రైతులు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు, వీర మహిళలు, కూటమి ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో అన్నదాతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్కంఠ పోరులో సాగిన రాజమండ్రి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికలు.!!

**- అధ్యక్షుడుగా మోతా బాల విజయ సారథి**

**కార్యదర్శిగా గంద్రోతు వేణుగోపాలస్వామి ( గోపి)**



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఎట్టకేలకు అందరీ సహాయ సహకారాలతో నిర్వహించబడిన ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికలు విజయవంతంగా జరిగాయి. ఉత్కంఠ భరతంగా సాగిన పోరులో 'మార్పు కోసం' నినాదంతో ముందుకు వచ్చిన కొత్త వారికే ఈసారి జర్నలిస్టులు పట్టం కట్టడం చర్చనీయాంశం.తాజాగా జరిగిన ఎన్నికల్లో రాజమండ్రి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా మోతా బాల విజయ సారథి, కార్యదర్శిగా గంద్రోతు వేణుగోపాలస్వామి ( గోపి)లు ఘన విజయం సాధించారు. అదేవిధంగా ఉపాధ్యక్షులు : పి. ఎస్. గంగాధర్, కొత్తపల్లి దుర్గాప్రసాద్ సంయుక్త కార్యదర్శులు : సోమాబత్తుల కృపానందం, కెవిఎన్ వరప్రసాద్, కోశాధికారి : శ్రీపాద పురుషోత్తమ కుమార్, కార్యవర్గ సభ్యులు: ఆకుల ఈశ్వర్, కొట్టే మధు. ఆర్ వి వి సత్యనారాయణ, పి. చంటిబాబు,పాలపర్తి శ్రీనివాస్, గరగ ప్రసాద్, జీ.వి. గోపాలకృష్ణ విజయం సాధించారు. కాగా కొత్తగా ఎన్నికైన కార్యవర్గాన్ని వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్ట్ సంఘాలు, ప్రముఖులు అభినందించారు.




## మచ్చా దత్త రెడ్డి మెరుపు సెంచరీ

**- 15 సిక్సర్లు 9 ఫోర్లు 161 పరుగులు**

**- అనంతపురం జిల్లా జట్టు ఘనవిజయం**

**- రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టుపైసిక్సర్ల వర్షం**




అనంతపురం, నేటి శుభోదయ ::: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలో జరుగుతున్న సీనియర్స్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలలో శనివారం అనంతపురం జిల్లా జట్టు ఘన విజయం సాధించింది. అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి విజయనగరంలో ఈ శనివారం జరిగిన మ్యాచ్ రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు అనంతపురం జిల్లా సీనియర్ జట్ల మధ్య పోటీ జరిగింది. పోటీల్లోసీనియర్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీల్లో రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టుపైమెరుపు సెంచరీ తో పాటు 161 పరుగులు సాధించారు అందులో 15 సిక్సర్లు 9 ఫోర్లు తో అద్భుతంగా రాణించారు. మచ్చ దత్తారెడ్డి కేవలం 106 బాల్స్ లో15 సిక్సర్లతోఏడు 9ఫోర్ లతో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. గ్రౌండ్ నలుమూలల ఫోర్లుసిక్సర్ల వర్షం కురిపించారు గ్రౌండ్ నలుమూలల సౌత్ జోన్ బౌలర్లపై విరుచుకు పడ్డారు. టాస్ గెలిచిన అనంతపురం జట్టు మొదట బ్యాటింగ్ ఎన్నుకుంది 50 ఓవర్లలో 417 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు కేవలం 323 పరుగులు చేసి ఆరు వికెట్లు కోల్పోయింది. అనంతపురం జిల్లా జట్టు రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు పై 94 పరుగులు తేడాతో ఘన విజయం సాధించింది.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలోని ఆంధ్ర క్రికెట్ సంఘంనార్త్ జోన్ క్రికెట్ అకాడమీ నందు జరుగుతున్న సీనియర్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీల్లో సౌత్ జోన్ అనంతపురం జిల్లా సీనియర్ జట్టు చెలరేగి ఆడింది సౌత్ జోన్ జట్టు అనంతపురం సీనియర్ జట్ల మధ్య శనివారం మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అనంతపురం జిల్లా జట్టు సౌత్ జోన్ బౌలర్ల పై విరుచుకుపడ్డారు. అనంతపురం జిల్లా జట్టు బ్యాట్స్మెన్లు మచ్చ దత్తారెడ్డి అర్జున్ టెండూల్కర్ 85 పరుగులు సాధించారు. మొదటి వికెట్ పార్ట్నర్ షిప్ కి 200 పరుగులు సాధించారు. అనంతపురం జిల్లా జట్టు 50 ఓవర్ లో 417 పరుగులభారీ స్కూలు చేసింది అనంతపురం జిల్లా జట్టు బ్యాట్ మెన్ లు మచ్చా దత్త రెడ్డి 161 పరుగులు అర్జున్ టెండూల్కర్ 85, పరుగులు గిరినాథ్ రెడ్డి 74 పరుగులు, హనీష్ వీరారెడ్డి 29 పరుగులు, మహేంద్ర రెడ్డి 22 పరుగులు సాధించి అనంతపురం జిల్లా జట్టు భారీ స్కూలు చేయడంలో సక్సెస్ అయ్యారు. రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ బౌలర్లు మాధవ రాయుడు రెండు వికెట్లు వాసు దేవరాజు రెండు వికెట్లు ఆంజనేయులు ఒక వికెట్ పటాన్ షరీఫ్ ఒక వికెట్ తీసుకున్నారు. తర్వాత బ్యాటింగ్ చేసిన రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు 50 ఓవర్లలో 3 23 పరుగులు మాత్రమే చేసి అనంతపురం జిల్లా జట్టు చేతిలో ఓటమిపాలయ్యింది. 95 పరుగుల తేడాతో అనంతపురం జిల్లా జట్టు రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు పై ఘన విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దత్తారెడ్డి ఎంపికయ్యారు. రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టులోని ఓపెనింగ్ బ్యాట్స్మెన్ నిఖిలేశ్వర్ రెడ్డి 38 పరుగులు బ్యాట్స్మెన్లు పృథ్వీరాజ్ 112 పరుగులు ధనుష్ 77 పరుగులు వాసుదేవరాజు 30 పరుగులు సాధించారు. అనంతపురం జిల్లా జట్టు బౌలర్లు మల్లికార్జున రెండు వికెట్లు మహేందర్ రెడ్డి ఒక వికెట్ జయంత్ కృష్ణ ఒక వికెట్ వినయ్ కుమార్ ఒక వికెట్ తీసుకున్నారు. సీనియర్స్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలలో అనంతపురం జిల్లా జట్టు మొదటి విజయాన్ని నమోదు చేసింది. అనంతపురం జిల్లా జట్టు తర్వాత మ్యాచ్ ప్రకాశం జిల్లా జట్టుతో 13వ తారీకున ఆడనుంది విజయం సాధించిన అనంతపురం జిల్లా సీనియర్ జట్టును ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

## రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ: ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



యాడికి, జూలై 11 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక :మండల పరిధిలోని చందన గ్రామంలో రీసర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తికావడంతో రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి శనివారం అధికారికంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పాసుపుస్తకాలను అందజేశారు. అనంతరం జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సొంత భూములకు సంబంధించిన పాసుపుస్తకాలపై రాజకీయ నేతల ఫోటోలు ఉండాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని, ఆ భూమిపై సర్వహక్కులు కేవలం రైతులకు మాత్రమే ఉంటాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల విధానాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ, రైతుల హక్కులకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా యాడికి మండలానికి సాగు, తాగు నీరు అందించాల్సిన బాధ్యత తనపై ఉందని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి మండల పరిధిలోని ప్రతి ఎకరాకూ నీరు అందించి రైతాంగాన్ని ఆదుకుంటానని ఆయన పునరుద్ఘాటించారు. రీసర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు తమ భూములపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు మరియు కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కండ్లు ఉన్న కబోది ఎనుముల రేవంత్‌రెడ్డి

- ఒక్క కన్నుతో చేసిన అభివృద్ధి ఆరు కళ్లతో ఏమి చేశారు

- దూషణలే సీఎం రేవంత్ రాజకీయ ఎజెండా



ఖమ్మం, నేటి శుభోదయ ::: కండ్లు ఉన్న కబోది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అని తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఘాటుగా వ్యాఖ్యానించారు. వ్యక్తిగత దూషణలు, వ్యక్తిత్వ హననమే సీఎం రేవంత్ ఎజెండాగా పెట్టుకున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. రోడ్డు ప్రమాదంలో జరిగిన దుర్ఘటన ఘటనలో తన కన్ను కోల్పోతే దానిని కించపరిచేలా గతంలోనూ ఇప్పుడు కూడా సీఎం రేవంత్ కించపరిచారని అన్నారు. హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ నేతలకు ఏ అంగ వైకల్యం అడ్డు వచ్చిందని ప్రశ్నించారు. శనివారం ఖమ్మం నగరంలో గల మమత హాస్పిటల్, కళాశాల ప్రాంగణంలో గల తన ఇంటి ఆవరణంలో ఉన్న క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఉన్న ఒక్క కన్ను తోనే ఎంత గొప్పగా పని చేసి ఘన విజయాలతో ఎంత అభివృద్ధి చేశానో ప్రజలకు తెలుసన్నారు. మంత్రిగా నేను ఒక్క కంటితో చేసిన పని ఇప్పుడు ఉన్న ముగ్గురు మంత్రులు 6 కళ్లతో ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తన మీద సీఎం, మంత్రులకు ఉన్న కక్ష తీర్చుకోవాలని కానీ ప్రజల మీద కాదని విషయ పరిజ్ఞానం లేక ముఖ్యమంత్రి స్థాయి మరిచి కన్ను లేదని పన్ను లేదని దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టు కోసం కృషి చేశానని వ్యక్తిగత విమర్శలతో తాత్కాలికంగా సంతృప్తి పడతారు కానీ ఎల్లకాలం ఉండదని ఇచ్చిన హామీలు అమలు చేయక డొంకతిరుగుడు మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అన్ని దేవుళ్ల మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసి రైతు భరోసా ను మూడు సీజన్లు ఎగవేశారు దాంతో పాటు 420 హామీల్లో ఏదీ సరిగ్గా అమలు చేయలేదని మీరు విమర్శించిన నా ఒంటి కన్నుతో గోదావరి వరదలను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలను రక్షించామని చెప్పారు. ఎల్ నినో ప్రభావం ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు ను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కాళేశ్వరంలో నీరు పారుతుందని వాస్తవమని నీరు వదలకుండా రైతులను నిండా ముంచుతున్నారని విమర్శించారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుకి శ్రీకారం చుడితే నేనే తెచ్చానని మంత్రి తుమ్మల చెప్పుకుంటున్నారని సీతారామ ప్రాజెక్టు కోసం 9 వేల కోట్లు ఖర్చు చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసింది పెద్దగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు నెత్తిన చల్లుకుని నీళ్లు కేసీఆర్ చేసిన సీతారామ ప్రాజెక్టు కృషి వల్లనే అవి గోదావరిని కృష్ణా నదిలో కలపాలని ఏ నాయకుడు కృషి చేయలేదని కేసీఆర్ ఒక్కరే దానికి శ్రీకారం చుట్టారు అని కొనియాడారు. నీళ్లు దిగువకు పోతుంటే ఏపీలో పట్టిసీమ ద్వారా ఏపీ సీఎం చంద్రబాబు నీళ్లు ఎత్తి పోసుకుంటున్నారని రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజల ప్రయోజనాల పట్ల కనీస చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. గతంలో భద్రాచలం వరకు 25 లక్షల క్యూసెక్కుల నీళ్లు వచ్చాయని అప్పుడు కొట్టుకుపోని భద్రాచలం ఇప్పుడు ఎందుకు కొట్టుకుపోతుందని ప్రశ్నించారు.

# రాజానగరం నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి అనుబంధ కమిటీలు నియామకం..!!

- మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ప్రకటన

- మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా సూరిశెట్టి కుటుంబరావు.

- ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా కన్నెం శ్రీనివాస్ నియామకం






కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ, ఎస్సీ విభాగాలకు మండల కమిటీలను నియో జకవర్గ సమన్వయకర్త జక్కంపూడి రాజా శుక్ర వారం ప్రకటించారు. ఎస్సీ కమిటీల్లో రెండు ప్రధాన సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించా మన్నారు. మండలంలో అన్ని డివిజన్లు, అన్ని గ్రామాల నుంచి అన్ని సామాజిక వర్గాలకు కమిటీల్లో ప్రాధాన్యత కల్పించినట్లు రాజా తెలిపారు. కోరుకొండ మండలం వైఎస్ ఆర్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గాడాల గ్రామా నికి చెందిన కన్నెం శ్రీనివాస రావును నియమిస్తున్నట్లు నియోజకవర్గ పార్టీ ఇంచా ర్జ్ జక్కంపూడి రాజా ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా తాత పూడి చక్రవర్తి, పెనుగుల ప్రకాశంలను, ప్రధాన కార్య దర్శులుగా కొయ్యన భీమ రాజు, మంచాల రమణ మట్టాడి బాపనయ్య ,కొల్లి ఇజ్రాయిల్,రేగుమళ్ళ సూరి బాబు ,కోరుమిల్లి రవి, గొల్ల అంబేద్కర్ ,పైడిమల్ల కిషో ర్ లను నియమించామని తెలిపారు. కార్యదర్శులు, సహాయ కార్యదర్శులుగా మరో 28 మంది కార్యవర్గ సభ్యు లను నియమించామ న్నారు. వైఎస్ఆర్సిపి బీసీ విభాగం: కోరుకొండ మండల వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం మండల అధ్య క్షుడిగా శ్రీరంగపట్నం గ్రామా నికి చెందిన సూరిశెట్టి కుటుంబరావును నియ మించినట్లు రాజా ప్రకటిం చారు. ఉపాధ్యక్షులుగా కొండా వీర వెంకటరావు, దోమాడ వరప్రసాద్, ప్రధాన కార్యద ర్శు లుగా పిల్లి త్రిమూర్తులు మేడిశెట్టి త్రిమూర్తులు సంక వరపు సాధుబాబు, బాలిన దుర్గా ప్రసాద్ లను, కార్యద ర్శు లుగా నేలపు రాంబాబు మునిడిపల్లి రామ్మోహన్, పూసర్ల రమేష్ లను ఎంపిక చేస్తామన్నారు. సహాయ కార్యదర్శిగా కరణం సత్తిబాబు సోమన వెంకటేష్ కొయిడాల అప్పల నరసింహారావు, వీరమల్ల సతీష్ లను నియమించామన్నారు. వీరితోపాటు మరో 16 మందిని కార్యవర్గ సభ్యు లుగా నియమించినట్లు రాజా ప్రకటించారు.

# సనాతన ధర్మానికి వి.హెచ్.పి రక్షణ కవచం

-- పరిపూర్ణ సిద్ధానంద స్వామి

- ప్రారంభమైన విశ్వహిందూ పరిషత్ ప్రాంత సమావేశాలు




ఒంగోలు, నేటి శుభోదయ ::: విశ్వహిందూ పరిషత్ నేటి సమాజంలో సనాతన ధర్మానికి కలిగే అన్ని ఇబ్బందులను సమర్థవంతంగా పరిష్కరించడం లో కీలక పాత్ర పోషిస్తుందని, నిరంతరం విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలుగా విశేషముగా విస్తరించి సమాజాన్ని ఉద్ధరించాలని అచలానందాశ్రమం పీఠాధిపతులు పరిపూర్ణ సిద్ధానంద స్వామి అభిభాషణ చేశారు. ప్రతి సంవత్సరం విశ్వహిందూ పరిషత్ నిర్వహించే వర్షారంభ సమావేశాలు రెండు రోజులపాటు రాష్ట్ర "విస్తృత స్థాయి సమావేశాల" పేరిట ఒంగోలు మహానగరంలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలో వి.హెచ్.పి ఒంగోలు జిల్లా అధ్యక్షులు తూనుగుంట మల్లికార్జునరావు అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. సంప్రదాయబద్ధంగా ఉదయం 9:00 గంటలకు గోపూజ, జ్యోతి ప్రజ్వలనతో విశ్వ హిందు పరిషత్ రాష్ట్ర సమావేశాలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పరిపూర్ణ సిద్ధానంద స్వామి పలు అంశాలపై మార్గదర్శన చేశారు. మరొక ముఖ్య అతిథిగా విచ్చేసిన క్విస్ ఇంజనీరింగ్ కళాశాలల అధినేత నిడమానూరి కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ సమాజానికి హిందుత్వానికి ఏదైనా చేయాలన్న తపనతో ఉన్న నాకు ఇటువంటి రాష్ట్రస్థాయి సమావేశాలకు ఆతిథ్యం ఇచ్చే అవకాశం రావడం, మా కళాశాలలో ఏర్పాటు చాలా సంతోషాన్ని కలిగిస్తున్నదని, ఇలాంటి కార్యక్రమాలు ఎన్నైనా నిర్వహించడానికి తాను తన సంస్థలు ఎల్లప్పుడూ సిద్దముగా ఉన్నామని తెలియజేశారు. ప్రధాన వక్త గా విచ్చేసిన విశ్వహిందూ పరిషత్ క్షేత్ర కార్యదర్శి ( తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కార్యదర్శి) తనికెళ్ళ సత్య రవికుమార్ మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలందరూ సంస్థ యొక్క పనిని పెంచే ప్రయత్నం చేయాలని గ్రామస్థాయి వరకు సంస్థ సిద్ధాంతాన్ని ప్రచారం చేసి కార్యకర్తలను తయారుచేయాలని, కార్యకర్తలకు శిక్షణ అవసరమని కావున కార్యకర్తలందరూ తప్పక శిక్షణ తీసుకుని విశ్వ హిందూ పరిషత్ ను విస్తరించాలని కార్యకర్తలందరికీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ కార్యకారిణి సదస్సులు వై.రాఘవులు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ సంఘటన కార్యదర్శి గుమ్మళ్ళ సత్యం, విశ్వహిందూ పరిషత్తు దక్షిణాంధ్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రం విష్ణువర్ధన్ రెడ్డి , మురళమ్మ, కార్యదర్శి పర్రె కోటేశ్వరరావు, సహకార్యదర్శి యస్. ప్రాణేష్ రాష్ట్ర మరియు వివిధ జిల్లాల నుంచి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్మోకాన్--2026లో డా. వరికూటి సుబ్బారావుకు గోల్డ్ మెడల్




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ పల్మోకాన్--2026లో ఖమ్మం జిల్లా క్షయ నియంత్రణ అధికారి (డీటీసీవో) డా. వరికూటి సుబ్బారావు ప్రతిభ కనబరిచారు. 'డిఫరెన్షియేటెడ్ టీబీ కేర్ మోడల్' అంశంపై ఆయన చేసిన శాస్త్రీయ ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మకమైన 'డా. కన్వల్‌చందర్ ఒరేషన్ గోల్డ్ మెడల్' అవార్డును ఆయన అందుకున్నారు. క్షయవ్యాధి నియంత్రణలో వినూత్న విధానాలు అమలు చేయడంతో పాటు శాస్త్రీయ పరిశోధనలకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించినట్లు వైద్య వర్గాలు తెలిపాయి. డా. వరికూటి సుబ్బారావు సాధించిన ఈ ఘనత ఖమ్మం జిల్లాకు గర్వకారణమని వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు అభినందించారు.

# మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బల్లాపల్లవి పనితీరు బెస్ట్ అంటున్న రైతులు


నిత్యం రైతులకు అందుబాటులో చైర్ పర్సన్

మార్కెట్ యార్డ్ లో మౌలిక వసతులు కల్పిస్తున్న వైనం



అనంతపురం బ్యూరో జూలై 11 నేటి శుభోదయ:అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లాపల్లవి ప్రతిరోజు మార్కెట్ యార్డ్ కు వెళ్లి రైతులకు ఇబ్బందులు కలగకుండా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నారు. గత 30 సంవత్సరాలు నుంచి మార్కెట్ యార్డుకు ఎంతోమంది చైర్మన్లు వచ్చారు గాని రైతులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు. గతంలో పనిచేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్లు ఎవరని రైతులకు తెలిసేది కాదని ఏ ఒక్క చైర్మన్ రైతులకు మేలు చేసింది ఏమీ లేదని ప్రస్తుత చైర్ పర్సన్ బల్లా పల్లవి రోజు మార్కెట్ యార్డు కు వచ్చి రైతులందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని కొనియాడుతున్నారు. గత ఆరునెలల్లో మార్కెట్ యార్డ్ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని ముఖ్యంగా రైతులకు కావాల్సిన భోజన వసతులను కల్పిస్తూ, రైతులందరికీ శుద్ధ జలాన్ని అందించడానికి వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. అనంతపురం జిల్లా నుంచి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే రైతులకు రాత్రి వేళల్లో నిద్రించడానికి ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేశారు. ప్రతి శనివారం, ఆదివారం రోజుల్లో సంత మార్కెట్ కు తెల్లవారుజామున వెళ్లి రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బల్లా పల్లవి శనివారం ఉదయం 4:30 గంటలకే మార్కెట్ యార్డుకు చేరుకుని, రైతులు, వ్యాపారుల వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా వాహనాలను క్రమబద్ధంగా క్లియర్ చేయిస్తూ, మార్కెట్ కార్యకలాపాలు సజావుగా కొనసాగేందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించడం జరిగింది. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నారు. దీంతో అక్కడున్న రైతులతో బల్లా పల్లవి చర్చిస్తుండగా కొంతమంది రైతులు ఆమె పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇలా పనిచేయలేదని మీరు మాత్రం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తూ మార్కెట్ యార్డు ను ఎంతో అందంగా తీర్చిదిద్దుతున్నారని అని చైర్ పర్సన్ తో చెప్పగా చైర్ పర్సన్ స్పందిస్తూ మార్కెట్ యార్డ్ లో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేయాలని ,మార్కెట్ యార్డ్ కు కొత్త శోభను తీసుకొస్తానని ఈ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా నిధులు తీసుకొచ్చి మార్కెట్ యార్డ్ రూపురేఖలను మార్చుతానని చెప్పడంతో అక్కడున్న రైతులు ఆనందంగా ఫీలయ్యారు. గతంలో మార్కెట్ యార్డుకు చైర్మన్లు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియదని కొంతమంది చైర్మన్ లను వారి ముఖాలను చూడలేదని మీరు ఒక్క మహిళ అయినప్పటికీ రాత్రింబవళ్లు పనిచేస్తున్నారని మీరు మార్కెట్ యార్డు లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని మీరు మంచి చైర్మన్గా చరిత్రలో నిలిచిపోతారని చైర్ పర్సన్ బల్లా పల్లవి ని రైతులు కొనియాడారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న చీఫ్ మినిస్టర్ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ (క్యాబినెట్ మినిస్టర్ ర్యాంక్), రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చి చౌదరి..!



రాజమహేంద్రవరం, కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఈనెల 13వ తేదీన ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ గేట్ల పునరుద్ధరణ, మరమ్మతుల పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా విచ్చేస్తున్నారు. కాగా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న చీఫ్ మినిస్టర్ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ (క్యాబినెట్ మినిస్టర్ ర్యాంక్), రాజానగరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చి చౌదరి ఈ ఏర్పాట్లను శనివారం దగ్గర ఉండి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులకు, నిర్వాహకులకు పెందుర్తి వెంకటేష్ పలు సూచనలను, సలహాలు అందించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పగడ్బందీగా నిర్వహించి, కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు పలువురు వెంకటేష్ ను కలుసుకున్నారు.. పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాటన్ బ్యారేజీ ఉన్నతాధికారులు, పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు చేయాలి ఓ పి ఎస్ ను అమలు చేయాలి

సిపిఎస్ వ్యతిరేక మహాసంగ్రామం

అనంతపురంలో వేలమంది ఉద్యోగులతో భారీ ర్యాలీ



అనంత పురం బ్యూరో జూలై 11 నేటి శుభోదయ :ఏపీ సిపి పిఎస్ ఎస్ ఈ ఏఆధ్వర్యంలో ఓ పి ఎస్ పునరుద్ధరణ కోసం శనివారం అనంతపురం నగరంలో ఆర్ట్స్ కళాశాల నుండి లలిత కళా పరిషత్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సుమారు 3వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సిపిఎస్ రద్దు -ఓ పి ఎస్ ముద్దు వంటి నినాదాలతో ర్యాలీ మారు మ్రాగింది. సిపిఎస్ ను రద్దు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని సుమారు 3 లక్షల యాభై వేల మంది ఉద్యోగుల జీవితాల లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. గతం లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక సంవత్సరం లో మెరుగైన విధంగా అందరి కి లబ్ధి చేకూరుస్తామని తెలియజేసి ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచినా కూడా ఇంకా సిపిఎస్ ఉద్యోగుల గురించి ప్రభుత్వం పట్టించు కోకుండా ఉండడం ఏ మాత్రం సమంజసం కాదు కావున తక్షణమే సిపిఎస్ ఉద్యోగులకు మేలు చేకూర్చే దిసగా ప్రభుత్వం చర్య తీసుకోవాలి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ జి ఈ ఏ రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్య నారాయణ, ఏపీ సీపీ ఎస్ ఈ ఏ రాష్ట్ర అధ్యక్షులు బాజీ పటాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క రిమి రాజేశ్వరరావు వ్యవస్థాపకులు పాలె లా రామాంజనేయులు యాదవ్, ఏపీ సిపి ఎస్ ఈ ఏ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జగదీష్, రవికుమార్ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు నీలం అశోక్, హరి ప్రసాద్, గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ సహదేవ రెడ్డి , స్టేట్ కౌన్సిలర్లు మల్లికార్జున, రంగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈపూర్ బీసీ, ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లలో అక్రమాలపై తల్లిదండ్రుల ఆందోళన



నేటి శుభోదయ పల్నాడు జిల్లా :సమగ్ర తనిఖీలు నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయంటున్న తల్లిదండ్రులుఈపూర్: ఈపూర్ మండలంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో నిర్వహణ సరిగా లేదంటూ తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఆకస్మికంగా పూర్తి స్థాయి తనిఖీలు నిర్వహిస్తే పలు అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు.విద్యార్థులకు అందిస్తున్న అన్నం, కూరల నాణ్యత ఆశించిన స్థాయిలో లేదని, పరిశుభ్రత విషయంలో కూడా లోపాలు ఉన్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.అంతేకాకుండా, హాస్టల్‌కు తక్కువ మంది విద్యార్థులు హాజరైనప్పటికీ హాజరు పట్టీల్లో ఎక్కువ మంది హాజరైనట్లు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఈ అంశంపై హాజరు రిజిస్టర్లు, స్టాక్ రికార్డులు, భోజన సరఫరా వివరాలను అధికారులు పరిశీలించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.వార్డెన్లు హాస్టల్‌కు నిర్ణీత సమయానికి రావడం లేదని, వచ్చినా కొద్దిసేపే ఉండి వెళ్లిపోతున్నారని, ఎక్కువ సమయం వినుకొండలోనే ఉంటున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వార్డెన్ల స్థానంలో ఇతరులు విధులు నిర్వహిస్తున్నారనే ప్రచారంపై కూడా అధికారులు విచారణ చేపట్టాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు ఇటీవల పల్నాడు జిల్లాలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల మాదిరిగానే ఈపూర్ హాస్టళ్లలో కూడా సమగ్ర తనిఖీలు చేపట్టి, ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి, నిజాలు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన ఆహారం, పారదర్శక నిర్వహణ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు వినుకొండ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజా దర్బార్



నేటి శుభోదయ పల్నాడు జిల్లా వినుకొండ :వినుకొండ: నియోజకవర్గ ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలో "ప్రజా దర్బార్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చీఫ్ విప్ కార్యాలయ నిర్వహణ అధికారి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు గారు స్వయంగా ప్రజల నుండి అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా విని పరిష్కరించనున్నారు. వినుకొండ పట్టణంతోపాటు, నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ప్రజలు ప్రజా దర్బార్‌కు హాజరై తమ సమస్యలను చీఫ్ విప్ జీవి గారి దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార మార్గం చూపడం జరుగుతుందని, ప్రజల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు.

-కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కే బాలాజీ

-ప్రతి రైతుకు, ప్రతి పొలానికి అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంది

-గతేడాదితో పోలిస్తే రెట్టింపు యూరియా విక్రయాలు

-54,805 మంది రైతులు ఇప్పటికే యూరియా కొనుగోలు

-ఫెర్టిలైజర్ సప్లై యాప్‌తో పారదర్శక సరఫరా

-స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు రైతు సేవా కేంద్రాల్లో ప్రత్యేక సహాయం



మచిలీపట్నం, జూలై 11,( అజయ్ నారగాని - నేటి శుభోదయ) జిల్లాలో యూరియా కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి రైతుకు, ప్రతి మడికి, ప్రతి పొలానికి అవసరమైనంత యూరియాను అందించే బాధ్యతను ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన యూరియా లభ్యత, సరఫరా వ్యవస్థపై వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందవద్దని తెలిపారు. గత ఏడాది జూన్ నెలాఖరు నాటికి జిల్లాలో 4,732 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని, ఈ ఏడాది అదే కాలానికి ఇప్పటికే 10,088 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించామని తెలిపారు. గతేడాదితో పోలిస్తే దాదాపు రెట్టింపు స్థాయిలో యూరియా పంపిణీ జరిగిందని చెప్పారు.ఇప్పటివరకు జిల్లాలో 54,805 మంది రైతులు యూరియాను కొనుగోలు చేశారని, జిల్లాలో తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు అవసరానికి మించి ముందుగానే కొనుగోలు చేయకుండా, అందరికీ సమానంగా యూరియా అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఫెర్టిలైజర్ సప్లై యాప్‌ను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ యాప్ అమలుకు రాష్ట్రంలో కృష్ణా, కాకినాడ జిల్లాలను పైలట్ జిల్లాలుగా ఎంపిక చేశారని చెప్పారు. కొత్త వ్యవస్థ ప్రారంభంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురైనా, వాటిని వెంటనే కేంద్ర, రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం యూరియా సరఫరా ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, అప్పుడప్పుడు సర్వర్ నెమ్మదించడం వంటి స్వల్ప సమస్యలు మినహా ఎలాంటి ఇబ్బందులు లేవని వివరించారు.స్మార్ట్‌ఫోన్ లేని రైతులు కూడా ఇబ్బంది పడకుండా ప్రతి రైతు సేవా కేంద్రంలో ప్రత్యేక సహాయ కేంద్రాలు (హెల్ప్‌డెస్క్‌లు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతుల తరఫున యాప్‌లో బుకింగ్ చేయించే ఏర్పాట్లు చేశామని, రైతుల సొంత మొబైల్ లేదా అందుబాటులో ఉన్న స్మార్ట్‌ఫోన్ ద్వారా కూడా నమోదు చేసే అవకాశం కల్పించామని చెప్పారు. స్మార్ట్‌ఫోన్ లేకపోవడం లేదా నిరక్షరాస్యత కారణంగా ఏ రైతుకూ యూరియా అందక ఇబ్బంది పడిన ఘటన తమ దృష్టికి రాలేదన్నారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి జ్యోతి రామణి, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, అగ్రికల్చర్ ఆఫీసర్ శాంతి పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్ల పంపిణి




గుడివాడ, జులై 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహార కిట్ల పంపిణీ చేశామని రోటరీ అధ్యక్షా, కార్యదర్శులు తెలిపారు. శనివారం స్థానిక ఏలూరు రోడ్డు వరల బజార్ వీధిలోని అంగన్వాడీ కేంద్రంలో గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీ బాలింతలకు పౌష్టిక ఆహార కిట్లను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతపల్లి సుగుణావతి ముఖ్యఅతిథిగా పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి సూచనలు, సలహాలు ఇచ్చారు. గర్భిణీలు రక్తహీనతకు గురికాకుండా యూట్యూబ్, గూగుల్ సలహాలు కాకుండా వైద్యుల సలహా మీద మందులు ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అదేవిధంగా బాలింతలు కూడా తల్లిపాల శ్రేష్టత కొరకు మంచి ఆహారాన్ని స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు గుళ్లపల్లి కిరణ్ బాబు, గండు నరేష్, పూర్వ సహాయ గవర్నర్ ముళ్ళపూడి రమణమూర్తి, పూర్వాధ్యక్షులు అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు, బలుసు శంకర్రావు, ఏ మారుతీ ప్రసాద్, కొల్లి శ్రీనివాసరావు, సాగిరాజు ఉదయభాస్కరరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ - విజయవాడ హెయిర్ బస్ డ్రైవర్ పై దాడి.నిరసనగా 43 బస్సులు బంద్

**-డ్రైవర్లపై దాడులను ఖండించిన ఆర్టీసీ కార్మికులు - చర్యలు తీసుకునే వరకు బంద్ కొనసాగింపు-బస్సులు నిలిపివేతతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు**



గుడివాడ, జులై 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ - విజయవాడ హెయిర్ బస్ డ్రైవర్ పై మానికొండ వద్ద దాడి జరగడాన్ని నిరసిస్తూ గుడివాడ ఆర్టీసీ డిపోలో ఏపీఎస్ఆర్టీసీ హెయిర్ బస్సుల యూనియన్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో డ్రైవర్లు కండక్టర్లు బంద్ కు దిగారు. డిపో పరిధిలోని 43 హెయిర్ బస్సులను డ్రైవర్లు, కండక్టర్లు నిలిపివేయడంతో జిల్లాలో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ డిపో ముందు ఆందోళన చేపట్టిన కార్మికులతో డిపో మేనేజర్ సునీల్ కుమార్ చర్చలు జరిపారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన ఆపేది లేదని కార్మికులు స్పష్టం చేశారు. ఈ ఆందోళనకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు.బాధిత డ్రైవర్ దుర్గారావు మాట్లాడుతూ"కానూరు వద్ద ఓ యువకుడు బస్సు ఆపమని అడిగాడు. సీట్లు ఖాళీ లేకపోవడంతో కొంత దూరం వెళ్లి బస్సు ఆపానన్నారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన యువకుడు దుర్భసలాడాడని నేను ప్రతిగా స్పందించినట్లు డ్రైవర్ చెప్పాడు. మార్గమధ్యలో మానికొండ వద్ద యువకుడి సమాచారంతో అతని కుటుంబ సభ్యులు బస్సును చుట్టుముట్టి నాపై విచక్షణారహితంగా దాడి చేశారు" అని దుర్గారావు తెలిపారు.సీఐటీయూ నేత ఆర్.సి.పి రెడ్డి మాట్లాడుతూ "స్త్రీ శక్తి పథకం కారణంగా ఆర్టీసీ బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణాలు పెరిగాన్నారు. రద్దీ కారణంగా బస్సులు ఆపకపోతే పలుచోట్ల డ్రైవర్లపై దాడులు జరుగుతున్నాయన్నారు.రాష్ట్రంలోని హెయిర్ బస్ డ్రైవర్లకు రక్షణ కల్పించాలని" ఆర్.సి.పి రెడ్డి డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెయిర్ బస్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.నిరసన కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు రేపానికొండ, కార్మికుల యూనియన్ నాయకులు టీ తేజ, జి మహేష్, ఎం నాగార్జున, ఎం పవన్ కుమార్, జాజుల మురళి, యోహాను, ఎస్ అప్పలరాజు, వై అయ్యప్ప ఎండి యూసఫ్ , తదితరులు పాల్గొన్నారు.

## జెల్ నుండి డిఎల్ గా పదోన్నతులు విజయవంతంగా నిర్వహణ



విజయవాడ, జులై 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కాలేజీలో డిఎల్ గా పదోన్నతులు పొందిన వారికి శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. జోన్ - 2 లోని అన్ని జూనియర్ కాలేజీ ల నుండి దాదాపు 100 మంది వరకు హాజరయ్యారు . 2012 లోను 2021 లోను జూనియర్ లెక్చరర్స్ గా అపాయింట్ అయిన వారికి అందరికీ ప్రమోషన్లు లభించాయి . అన్ని ప్రాంతాలను ఆప్షన్స్ గా చూపించడం పట్ల ఆస్పిరెంట్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఏపీజీఈఏ సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ డిగ్రీ అధ్యాపకులు గా పదోన్నతులు పొందిన వారిని అభినందించారు. వారి ఆధ్వర్యంలో ఈ పదోన్నతులు సాధ్యపడటం తమకు ఎంతో ఆనందం కలిగించిందని, 13 సంవత్సరాల నుండి వేచి ఉండి ఇప్పటికీ ఈ పదోన్నతులు సాధ్యం కావడం పట్ల అని ఆస్పిరెంట్స్ తమ కృతజ్ఞతలు తెలియజేశారు .

## "గ్రామాల అభ్యుదయమే పవన్ లక్ష్యం ఎమ్మెల్యే బొలిశెట్టి"




తాడేపల్లిగూడెం జులై 11 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: రాష్ట్రంలో ప్రతి గ్రామ అభ్యుదయమే లక్ష్యంగా జనసేన అధ్యక్షులు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మన్యం జిల్లా,పార్వతీపురం నియోజకవర్గం, బలిజపేట మండలం,పెద్ద పెంకి గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. అభివృద్ధి పనులను క్షేత్ర పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపెంకి గ్రామాన్ని పవన్ కళ్యాణ్ దత్తత తీసుకున్నారని, ఆ గ్రామ అభివృద్ధి కి రూ.14 కోట్లు మంజూరు చేశారని తెలిపారు.కోనేరు రోడ్డు, గాంధీ బొమ్మ సెంటర్లో రోడ్డు, డ్రైనేజీల నిర్మాణ పనులను పర్యవేక్షించి, నాణ్యతకు అవసరమైన సూచనలను చేశారు. సంక్షేమం,అభివృద్ధి సమగ్రంగా జరిగే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. మెరుగైన జీవన ప్రమాణాలను రాష్ట్ర ప్రజలందరికీ అందించాలనే ధృడ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అహర్నిశలు శ్రమిస్తున్నారని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియకు మరో 3 రోజులు ప్రతి ఓటును గుర్తించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు

**గుడివాడ సర్ ప్రక్రియలో టాప్-5 స్థానంలో నిలిచింది.**

**-14వ తేదీ అర్ధరాత్రి వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించే అవకాశం.**




గుడివాడ, జులై 11( అజయ్ నారగాని - నేటి శుభోదయ) సర్ ప్రక్రియకు మరో 3 రోజుల్లో ముగియనున్న దృష్ట్యా ప్రతి ఓటును గుర్తించే ప్రక్రియ లో టిడిపి బి.ఎల్.ఎ లు, పార్టీ యంత్రాంగం కష్టపడాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు.గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - సర్ ప్రక్రియకు మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉందన్నారు. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుని అధికారులు, బీఎల్వోలతో పాటు పార్టీ యంత్రాంగం అంతా ఓట్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. గుడివాడలో సర్ ప్రక్రియ అద్భుతంగా జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీ తరపున ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ బీఎల్వోలకు టీడీపీ బీఎల్ఏలు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో తమ వద్ద ఉన్న డేటాను ఏఐ ద్వారా అనుసంధానించి మరింత సమాచారం సేకరిస్తున్నామని వెల్లడించారు. మారుమూల గ్రామాల నుంచి ప్రతి ఒక్క ఓటరును గుర్తించే పనిలో నిమగ్నమయ్యామని, ఇల్లు మారిన వారు, వేరే ప్రాంతాలకు వెళ్లిన వారిని కూడా గుర్తిస్తున్నామని చెప్పారు. పార్టీ యంత్రాంగం కృషి ఫలితంగా ఇప్పటికే చాలా మందిని గుర్తించగలిగామని, ఈ చివరి మూడు రోజుల్లో మరింత మందిని గుర్తిస్తామని ధీమా వ్యక్తం చేశారు.సర్ ప్రక్రియపై ప్రభుత్వం పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తోందన్నారు. లక్షలాది మంది ప్రజలు ఇప్పటికే ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించారని తెలిపారు. అవగాహన లేని వారికి ఇరుగుపొరుగు వారు వివరించాలని కోరారు. 14వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించే అవకాశం ఉందనీ,తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద బీఎల్వోలు అందుబాటులో ఉంటారని, లేదా స్థానిక కూటమి నాయకత్వాన్ని సంప్రదించవచ్చని సూచించారు.ఈ మూడు రోజులు ప్రభుత్వం చేస్తున్న కృషికి అందరం సహకరించాలని పార్టీ యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. అందరి కృషి ఫలితంగా సర్ ప్రక్రియలో గుడివాడ టాప్-5 స్థానంలో నిలవడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ బీఎల్ఏలు, పార్టీ యంత్రాంగం సేకరించిన పూర్తి డేటాను ప్రభుత్వ బీఎల్వోలకు అందిస్తున్నామని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికిలో ముమ్మరంగా ఎన్నికల సర్వే



యాడికి జులై 11 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : తాడిపత్రి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి పట్టణంలో శనివారం ఎన్నికల సర్వే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ముమ్మరంగా నిర్వహించారు. రాబోయే రోజుల్లో ప్రతి బూత్ పరిధిలో పకడ్బందీగా ముందుకు సాగేలా, ఓటర్ల జాబితా పరిశీలన మరియు క్షేత్రస్థాయి పరిస్థితులపై అంచనా వేసేందుకు ఈ ప్రత్యేక సర్వేను చేపట్టారు.?ఈ సర్వే కార్యక్రమంలో యాడికి టౌన్ 86వ బూత్ ఇంచార్జ్ బాలు, యాడికి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పత్తికొండ అరుణమ్మలు స్వయంగా పాల్గొని పర్యవేక్షించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి దిశానిర్దేశంలో 86వ బూత్ పరిధిలో ప్రతి ఇంటిని సందర్శిస్తూ సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను, ఓటర్ల వివరాలను ఎప్పటికప్పుడు సేకరించి నివేదికను సిద్ధం చేస్తున్నామని వివరించారు. ఎన్నికల ముందస్తు సన్నద్ధతలో భాగంగా ఈ సర్వే ఎంతో కీలకంగా మారుతుందని, ఎమ్మెల్యే నమ్మకాన్ని నిలబెడుతూ బాధ్యతాయుతంగా సర్వేను పూర్తి చేస్తామని బాలు మరియు అరుణమ్మలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ముఖ్య నాయకులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో మంజూరైన సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే సతీమణి, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి, కూటమి నాయకులు..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలానికి చెందిన పలువురుకి వైద్యం అనంతరం రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే సతీమణి, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి శనివారం లబ్ధిదారులకు అందజేశారు. గాడాల గ్రామానికి చెందిన గంగాధర వెంకటరమణకి రూ. 36,819 - లు, నిడిగట్ల గ్రామానికి చెందిన చలంశెట్టి లక్ష్మణరావుకి రూ. 54,908- లు, కాపవరం గ్రామానికి చెందిన కేశినేని నరసింహకి రూ. 28,734- లు, కోరుకొండ గ్రామానికి చెందిన తాటికొండ అమ్మిరాజుకి రూ.57,719- , నల్లల భగవంతుడుకి రూ.77,558- లు, శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన బత్తుల సరోజినీకి రూ. 30,028- లు, కోటి గ్రామానికి చెందిన చుంచు శిరీషకి రూ. 45,227- లు, కోటికేశవరం గ్రామానికి చెందిన ఎరుల్లా రమేష్కి రూ. 1,15,738- లు, బొల్లెద్దుపాలెం గ్రామానికి చెందిన నక్కా మంగకి రూ. 62,160- లు, జంబూపట్నం గ్రామానికి చెందిన పితాని నాగమల్లేశ్వరికి రూ. 37,378- లు, నర్సాపురం గ్రామానికి చెందిన రాయపాటి శివాజీకి రూ. 52,522- , నాగ ప్రసాద్కి రూ. 16,084- లు, కనుపూరు గ్రామానికి చెందిన సీరం సీతామహాలక్ష్మికి రూ.17,114 లు - , పెంటకోటి విజయకుమారికి రూ. 70,105 లు-, విరోటి త్రిమూర్తులుకి రూ. 43,034 లు-, అమరశెట్టి వీర బాపనయ్య స్వామికి రూ. 24,145 - లు, గాదరాడ గ్రామానికి చెందిన పాలం నాగేంద్రప్రసాద్కి రూ.20,000- లు సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి.

**జిల్లాలో 18,258 మెట్రిక్ టన్నుల యూరియా 4,794 మెట్రిక్ టన్నుల డిఏపి అందుబాటులో ఉంది..-ఏపీఎఎంఎస్ యాప్ ద్వారా యూరియా పంపిణీ వ్యవస్థతో అవసరమైన మేరకు యూరియా వాడకంపై రైతుకు తెలపడంతోపాటు మరింత సమర్థత, పారదర్శకత తీసుకురావడానికి వీలవుతుంది..**



అనంతపురం బ్యూరో జులై 11 నేటి శుభోదయ:అనంతపురం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం జిల్లాలో యూరియా పంపిణీ మరియు ఎలాంటి ఆటంకాలు లేకుండా రైతులకు యూరియా పంపిణీ చేయడానికి ప్రభుత్వం చేపట్టిన వివిధ సౌకర్యాలపై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విజయనగరం శ్రీకాకుళం, కొన్ని జిల్లాల్లో గత కొద్ది కాలం క్రితం జరిగిన సంఘటనల నేపథ్యంలో యూరియాకి సంబంధించి కొన్ని ప్రతికూల వార్తా కథనాలు రావడం జరిగిందన్నారు. అందులో భాగంగా మన జిల్లాలో యూరియా పంపిణీ ఎలా చేస్తున్నామన్నది ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రెస్ మీట్ నిర్వహించామన్నారు. జూన్ 8 నుంచి మన రాష్ట్రంలో ఫర్టిలైజర్స్, యూరియా, డిఏపి పంపిణీ అన్నది ఏపీఎఎంఎస్ యాప్ ద్వారా చేపట్టడం జరుగుతోందన్నారు. గతంలో మాన్యువల్గా జరుగుతున్న ఈ పంపిణీ ప్రక్రియను, ఇప్పుడు యాప్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. దీనివల్ల పంపిణీ వ్యవస్థలో మరింత సమర్థత, పారదర్శకత తీసుకురావడానికి వీలవుతుందన్నారు. ఈ ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ నుండి ఈ సరికొత్త యాప్ ఆధారిత విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఏదైనా ఒక పంట వేస్తున్నప్పుడు, ఆ పంట ఎలాంటిది, ఎన్ని ఎకరాల్లో వేస్తున్నారు అన్నదాన్ని బట్టి అదే యాప్ ఎన్ని బస్తాలు ఎరువులు వేయాలన్నది చెప్తుందని, దాన్ని బట్టి రైతులు ఎక్కువ యూరియా మందులు ఉపయోగించుకుండా, సమర్థవంతమైన యూరియా పంపిణీ చేయడం కోసమని ఈ పద్ధతి చాలా ఉపయోగపడుతూ ఉంటుందన్నారు. గత నెల నుంచి మన రాష్ట్రంలో, మన జిల్లాలో ఈ పద్ధతి ద్వారానే ప్రతి ఒక్కరికి, ప్రతి రైతుకి కూడా పంపిణీ చేయడం మొదలు పెట్టామన్నారు. యాప్ మొదలుపెట్టినప్పటి నుంచి క్షేత్రస్థాయి వరకు వ్యవసాయ శాఖ ద్వారా శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై రిటైలర్స్ కు కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈ పద్ధతిలో ప్రతి ఒక్క రీటైలర్ ఆర్ఎస్కే దగ్గర నుంచి ప్యాక్స్ ఆ తర్వాత డీసీఎంఎస్ ఇలా ప్రతి ఒక్కరూ ఎవరైతే రీటైలర్స్ ఉంటారో, లైసెన్స్ రీటైలర్స్ ఉంటారో, ప్రతి ఒక్కరిని కూడా మనం ఈ యాప్ లోకి ఎన్రోల్ చేసుకుంటూ దాని తర్వాత ముందుకు వెళ్ళడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు మొత్తం జిల్లాలో ఉన్న 3,91,215 మంది రైతులకు సంబంధించి 90 శాతం రైతులు ఈ సిస్టంలో భాగస్వామ్యం అవ్వడం జరిగిందని తెలిపారు. మిగిలిన 10 శాతం మంది ఎవరైతే ఉన్నారో వాళ్లు కూడా వచ్చే వారం, పది రోజుల్లోపు ఇందులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు.యూరియా నిల్వలకు సంబంధించి ప్రస్తుతం జిల్లాలో 18,258 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, 4,794 మెట్రిక్ టన్నుల డిఏపి అందుబాటులో ఉందన్నారు. జూలై నెలకు సంబంధించి యూరియా 11 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, జిల్లాలో ప్రస్తుతం 18,258 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. అవసరమైన మేరకు యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, జిల్లాలో యూరియా పంపిణీ సజావుగా జరుగుతోందన్నారు. దీనికి సంబంధించి సీఎంఓ నుంచి ఒక ఫీడ్బ్యాక్ కూడా ఇవ్వడం జరిగిందని, దాంట్లో చూసుకుంటే ఓవరాల్గా స్టేట్ యావరేజ్ కంటే మన జిల్లా పనితీరు అన్ని కేటగిరీలో చాలా పరిపూర్ణంగా ముందుకెల్తోందని, ఎటువంటి సమస్యలు లేవని, రైతులు ఎంఆర్పీ ధర కంటే ఎక్కువ ధరకు పెట్టి కొనాల్సిన అవసరం లేదన్నారు. ఏదైనా అపోహలు ఉన్నా లేదా ఎవరైనా రిటైలర్ నానో యూరియా కొంటేనే యూరియా అమ్ముతాము అని కొంచెం ఒత్తిడి చేస్తున్నా, సంబంధిత ఆర్ఎస్కే అసిస్టెంట్ కి మీరు ఫిర్యాదు చేయొచ్చని, వారిపైన కేసులు నమోదు చేస్తామన్నారు. దీనిపైన రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, అగ్రి ఎడి రాకేష్ పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను తారుమారులో...అసలు దోషులెవరు

**-తాజా కుంభకోణంపై దృష్టి. మతిన్ దంపతులు అరెస్టు**




గుడివాడ, జులై 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ పురపాలక సంఘంలో చోటుచేసు కున్న ఆస్తుల అక్రమ మ్యుటేషన్ కుంభకోణం వ్యవహారాలపై ఉన్నత అధి కారులు దృష్టి సారించారు. దీని వెనుక ఉన్న వ్యక్తులెవరన్నది లోతుగా ఆరా తీయడానికి సన్నద్ధ మవుతున్నారు. ఈ వ్యవహారంపై పురపాలక కమిషనర్లు ఫిర్యాదులు చేయడంతో పట్టణంలోని వన్ టౌన్, గుడివాడ సబ్ రిజిస్ట్రార్, గుడివాడ టూటౌన్ పోలీసులు దూకుడు పెంచారు. కొందరు ఉద్యోగులు భారీ స్థాయిలో మామూళ్లను తీసు కుని గతంలో చాలా ఆస్తుల మ్యుటే షన్ను యథేచ్ఛగా కొనసాగించారు. నకిలీ అసెస్మెంట్ పత్రాలను సృష్టించి అడ్డగోలుగా ఒకరి ఆస్తిని మరొకరి పేరున మార్చేశారు. తమను నకిలీ పత్రాలతో నమ్మించి షేక్ లతీఫున్నీసా, బేగంబీలకు చెందిన ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నా దని షేక్ మదీన్పై గుడివాడ సబ్ రిజిస్ట్రార్ వన్టౌన్ పోలీసు లకు కొంతకాలం క్రితం ఫిర్యాదు చేశారు. ఇదే వ్యవహారంలో పురపా లక రికార్డులను తారుమారు చేసి నకిలీ పత్రాలతో మదీన్ వారి బంధువుల ఆస్తిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, విచారణ చేసి దోషులను శిక్షించా లని పురపాలక కమిషనర్ కూడా గురువారం టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో షేక్ మదీన్, అతని భార్య షేక్ జబీనా లను గుడివాడ వన్టన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఎవరిని వదలం..ఈ అక్రమ మ్యుటేషన్ కేసులో దోషులు ఎలాంటి వారైనా వదిలేది లేదని గుడివాడ వన్, టూటౌన్ సీఐలు కొండపల్లి శ్రీని వాస్, జె. ఆర్. కె. హనీష్ స్పష్టం చేస్తున్నారు. ఆస్తిపన్ను పత్రాలను అక్రమంగా తారుమారు చేసిన వ్యవహారంలో పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది పాత్ర కీలకమని భావించి ఆ దిశగా విచారణ ముందుకు తీసు కెళ్తున్నారు. మదీన్ ఆస్తి పన్ను పత్రాలను తారుమారు చేసి కేవలం మూడు నెలలకు పన్ను చెల్లించి సదరు ఆస్తిని తన పేరున ఆ తర్వాత అతని భార్య పేరున రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వెనుక కీలక మైన ఉద్యోగుల హస్తం ఉందని, వారు ఎవ రన్నది ఆరా తీస్తున్నారు. పైగా ఈ తంతు అంతా పురపాలక సంఘ ఐపీ అడ్రస్లతో నిర్వహించడం, పైగా పబ్లిక్ ఐపీ అడ్రస్ను వాడి అక్రమాలకు పాల్పడుతుంటే అధికా రులు చర్యలు తీసుకోకుండా ఉండటం వెనుక పురపాలక అధికారుల పై కూడా పోలీసులు విచారణ చేపట్టారు. ఆస్తి పత్రాలు పరిశీలిం చకుండా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికా రులు కేవలం ఇంటి పన్ను చూసి ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారు దీనివెనుక సూత్రధా రులు, పాత్రధారులు ఎవరైనా ఉన్నారా అనే కోణంలో కూడా విచారణ సాగుతోంది.


## డ్రంక్ అండ్ డ్రైవ్పై ఉక్కుపాదం -- 10 మందికి 5 రోజుల జైలు, 12 మందికి రూ.1.20 లక్షల జరిమానా




కాకినాడ జిల్లా, జగ్గంపేట జులై 11 నేటి శుభోదయ జగ్గంపేట: మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై జగ్గంపేట పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ ఆదేశాలు, పెద్దాపురం డీఎస్పీ శ్రీ ఏ.బి.జి. తిలక్ పర్యవేక్షణలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎస్సై టి. రఘునాథరావు మరియు పోలీసు సిబ్బంది గత వారం రోజులుగా నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 22 మంది వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.పట్టుబడిన వారిని శనివారం పెద్దాపురం గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, గౌరవ మెజిస్ట్రేట్ 10 మందికి ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. మరో 12 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.1,20,000 జరిమానా విధించారు.కోర్టు ఉత్తర్వుల మేరకు జైలు శిక్ష పడిన వారిని పెద్దాపురం సబ్జైలుకు తరలించినట్లు ఎస్సై టి. రఘునాథరావు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ బి. తిరుపతిరావు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ం


## వినాయక ఉత్సవాలను సేవాభావంతో నిర్వహించాలి..!!

**- ఉత్సవ బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా,బీజేపీ కన్వీనర్ కె, ఎన్,ఆర్, డి,సి,సి,బి చైర్మన్ కోన తాతారావు**




( నేటి శుభోదయ జులై : 12 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) గాజువాక హైందవ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా వినాయక ఉత్సవాలను నిర్వహించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు.ఈ మేరకు ఎస్వీ ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో శ్రీనగర్ డీ మార్ట్ సమీపంలోని ఓపెన్ గ్రౌండ్ లో నిర్వహించనున్న వినాయక ఉత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్సవాలు సేవాభావంతో,ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించాలని భక్తులను ఇబ్బంది పెట్టేలా చేయకూడదని అన్నారు.ఉత్సవాల నిర్వహణ ద్వారా గాజువాక ప్రాంత ప్రతిష్టతను మరింత పెంచేలా చేయాలన్నారు.హైశీదవ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవి అని వాటిని కాపాడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు.ఉత్సవాల్లో భక్తులకు ఉచిత దర్శనం ఉండాలని,వ్యాపార ధోరణిలో వ్యవహరించకూడదని స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,నిర్వాహకులు కొశిరెడ్డి పృథ్వి,డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు,జనసేన నాయకులు తిప్పల రమణారెడ్డి,మురళి,రౌతు గోవింద్,మాజీ కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్,నల్లూరు సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు

## బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకార కుటుంబ సభ్యులకు



( నేటి శుభోదయ జులై :12 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) విశాఖపట్నం చేపల వేటకు వెళ్లి సముద్రంలో బోటు బోల్తా పడిన ప్రమాదంలో గల్లంతైన మత్స్యకార కుటుంబ సభ్యులను పరామర్శించిన రీజనల్ కో-ఆర్డినేటర్లు కురసాల కన్నబాబు ,శ్రీ గుడివాడ అమర్నాథ్ ,మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ,మాజీ మంత్రి బాలరాజ ,విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ కె.కె రాజు ,విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ చిన్న శ్రీను ,ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ,సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్,తిప్పల దేవన్ రెడ్డి ,మొల్లి అప్పారావు ,రాష్ట్ర మత్స్యకార విభాగం అధ్యక్షులు పేర్ల విజయచందర్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.మల్లీశ్వరి ,నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం,సతీష్ వర్మ,రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ద్రోణంరాజు శ్రీవత్సవ ,జానకిరామ్ ,జీవి రామచంద్రరావు ,పెనుమత్స శ్రీదేవి వర్మ ,బోనీ శివరామకృష్ణ ,సనపల రవీంద్ర భరత్ ,చెన్న జానకిరామ్,మరియు బాధిత కుటుంబ సభ్యులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుద్ధవరంలో ఆధునీకరించిన పీఏసీఎస్ భవనం ప్రారంభం

**భవనాన్ని ప్రారంభించిన కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

**-గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార రంగమే వెన్నెముక : నెట్టెం రఘురామ్ , ఎమ్మెల్యే యార్లగడ్డ.**

**-రైతులు, చేతివృత్తిదారులకు సహకార సంఘాల ద్వారా రుణాలు : నెట్టెం రఘురామ్**

**-సహకార్ సే సమృద్ధి పేరుతో సహకార రంగంలో అన్ని సేవలను డిజిటలైజేషన్ చేస్తున్నాం : నెట్టెం రఘురామ్**

**-సహకార సంఘాల్లో పారదర్శకతకు జీఓ-90 అమలు అవసరం : ఎమ్మెల్యే యార్లగడ్డ**



గన్నవరం, జులై 11 ( అజయ్ నారగాని,- నేటి శుభోదయ,) గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార రంగమే వెన్నెముక అని కృష్ణా జిల్లా కేంద్ర సహకార (కేడీసీసీ) బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, రాష్ట్ర ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. గన్నవరం మండలం బుద్ధవరం గ్రామంలో శనివారం నూతనంగా ఆధునీకరించిన ది బుద్ధవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ (పీఏసీఎస్) ను కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామం నుంచి పీఏసీఎస్ కార్యాలయం వరకు ఎడ్ల బండిపై ర్యాలీగా చేరుకుని రైతులు, ప్రజలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నూతన భవనాన్ని ప్రారంభించారు. పీఏసీఎస్ భవన నిర్మాణానికి స్థలం అందించిన దాత గూడవల్లి మల్లిఖార్జున వరప్రసాద్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార వ్యవస్థ వెన్నెముక వంటిదని అన్నారు. ప్రాథమిక సహకార సంఘాల ద్వారా రైతులు, చేతివృత్తిదారులకు రుణాలు అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం "సహకార్ సే సమృద్ధి" నినాదంతో దేశవ్యాప్తంగా సహకార సంఘాలను కంప్యూటరీకరణ, డిజిటలైజేషన్ చేస్తోందని, రుణాల దరఖాస్తు నుంచి మంజూరు, ఆడిట్ వరకు అన్ని ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించేలా సాంకేతికతను వినియోగిస్తున్నామని చెప్పారు. కృష్ణా జిల్లాలో 425 సహకార సంఘాలు రైతులకు సేవలందిస్తున్నాయని, వ్యవసాయ రుణాలతో పాటు వ్యవసాయేతర రుణాలను కూడా అందించే దిశగా కేడీసీసీ బ్యాంకు పనిచేస్తోందన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని సహకార సంఘాల అభివృద్ధిని ప్రత్యేకంగా చూడాలని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్‌ను బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే కోరినట్లు తెలిపారు. ఆ మేరకు బుద్ధవరం పీఏసీఎస్ భవనం ఆధునీకరణతో పాటు కొత్తపల్లి సహకార సంఘం అభివృద్ధి, సూరంపల్లిలో కళ్యాణమండపం నిర్మాణం, కేసరపల్లి పీఏసీఎస్ పునరుద్ధరణ, అక్కడ మూతపడిన బ్యాంకు శాఖను తిరిగి ప్రారంభించేందుకు అంగీకరించినందుకు నెట్టెం రఘురామ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని సహకార సంఘాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురై దాదాపు మూతపడే పరిస్థితికి చేరుకున్నాయని, కేసరపల్లి పీఏసీఎస్ కూడా అలాంటి పరిస్థితినే ఎదుర్కొందన్నారు. ఆ సంఘాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు రూ.8 లక్షలు అవసరమని ఫోన్‌లో చెప్పగానే వెంటనే నిధులు మంజూరు చేసిన కేడీసీసీ చైర్మన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో 2 వేలకుపైగా సహకార సంఘాలు ఉండగా, కృష్ణా జిల్లాలో 425 సంఘాలు పనిచేస్తున్నాయని చెప్పారు. సహకార సంఘాల్లో పారదర్శక పాలన కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ-90ను వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఒకే గ్రామంలో 30--35 సంవత్సరాల పాటు ఒకే వ్యక్తి సెక్రటరీ గా కొనసాగడం వల్ల సహకార సంఘాల్లో అక్రమాలు, అవకతవకలకు అవకాశం ఏర్పడుతోందన్నారు. చదువు లేని పీఏసీఎస్ అధ్యక్షులు ఉన్న చోట్ల కార్యదర్శులదే పూర్తి పెత్తనం సాగుతోందని, ఆర్థిక సంస్థల్లో ఒకే చోట సుదీర్ఘకాలం పనిచేయడం మంచిది కాదన్నారు. జీఓ-90 అమలుపై పలుమార్లు సహకార శాఖ మంత్రిని కోరినా ఇప్పటికీ అమలు కాలేదని, ఇకనైనా కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురామ్ ఆప్కాబ్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించి అమలుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. తాను కేడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా ఉన్న సమయంలో తన నియోజకవర్గానికి ప్రత్యేకత ఇవ్వలేకపోయానని... తాను అడిగిన వెంటనే ప్రస్తుతం నెట్టెం రఘురామ్ ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా మంజూరు చేస్తుండడం సంతోషకరమన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని పీఏసీఎస్ అధ్యక్షులు, డైరెక్టర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సంఘాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను కేడీసీసీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఏ సునీల్, గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, ఏయంసి వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, బుద్ధవరం గ్రామ పి.ఏ.సి.ఎస్ చైర్ పర్సన్ ముద్రబోయిన శ్రీవాసరావు, డైరెక్టర్లు మన్నెం శ్రీనివాసరావు, గుర్రం రవి సత్యనారాయణ, కంభంపాటి లక్ష్మీ, బొప్పూడి ప్రవీణ్, గొంది నరేంద్ర, అన్నే హరికృష్ణ, మేడేపల్లి రమ, బుస్సే సరిత, దేవినేని సులోచన, నెక్కంటి శ్రీదేవి, బడుగు బాలమ్మ, సబ్బినేని తనూజ, మల్లారెడ్డి కిషోర్, వేమూరి రవి, కానూరు యుగంధర్, ఆర్నేపల్లి వరలక్ష్మి, మేకా స్వాతి, కొల్లి లక్ష్మీ నారాయణ, అరికట్ల రవి, బుస్సే నాగ ప్రసాద్, చిమటా రవివర్మ, సవలం దినేష్, బోయపాటి మురళీకృష్ణ, మద్దినేని వెంకటేశ్వరరావు, అడుసుమిల్లి నవీన్, పాలడుగు నాని, గొంది శివ కోటేశ్వరరావు, గోగం బాల కోటయ్య, అట్లూరి నాని, మున్నంగి బాబురావు, బండి భాస్కర్, షేక్ కరీముల్లా, గార్లపాటి రాజేశ్వరరావు, పరుచూరి నరేష్, కాంద్రు అజయ్, సూరిబోయిన రాంబాబు, వేగే కృష్ణారావు, మొవ్వ వేణుగోపాల్, కనకవల్లి శేషగిరిరావు, నిమ్మకూరి మధు, మన్నెం శ్రీనివాసరావు మరియు స్థానిక రైతులు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు సహకార సంస్థల అధికారులు, పిఏసిఎస్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అస్పాగో ఇథనాల్ పరిశ్రమ సామర్థ్యం పెంపుపై ప్రజాభిప్రాయ సేకరణ ఒక బూటకం: పాటంశెట్టి సూర్యచంద్ర

**లాభాలు కంపెనీవారికి... కాలుష్యం,రోగాలు ప్రజలకా ప్రజలకు సమాచారం ఇవ్వకుండా రహస్యంగా ముగించే కుట్ర ఎమ్మెల్యే శ్రీ నెహ్రూ గారూ, నవీన్ గారు మీరు కాలుష్యకారక పరిశ్రమ పక్షమా... బాధిత గ్రామాల పక్షమా.పరిశ్రమ కాలుష్య వాస్తవాలపై14న జరిగే గ్రామసభకు తరలిరావాలని ప్రజలకు సూర్యచంద్ర పిలుపు**




కాకినాడ జిల్లా, జగ్గంపేట జులై 11 నేటి శుభోదయ:గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామంలోని అస్పాగో ఇథనాల్ పరిశ్రమ ఉత్పత్తి సామర్థ్యాన్ని 2 లక్షల లీటర్ల నుండి 3 లక్షల లీటర్లకు పెంచేందుకు ఈనెల 14వ తేదీన నిర్వహించ తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కేవలం ఒక ప్రహసనమని, దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణపై స్థానిక ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కనీస అవగాహన కల్పించకుండా అధికారులు కాలయాపన చేయడం అన్యాయమన్నారు.?ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, అస్పాగో ఇథనాల్ పరిశ్రమ వల్ల స్థానిక ప్రజల జీవితాలు ఎలా అతలాకుతలం అవుతున్నాయో పాయింట్ల వారీగా వివరించారు:

1.భూగర్భజలాలుహారతి;

ఎండిపోతున్న వ్యవసాయ బోర్లు

ఒక్క లీటరు ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి దాదాపు 4 నుండి 5 లీటర్ల స్వచ్ఛమైన నీరు అవసరమవుతుంది. ఇప్పుడు రోజుకు 3 లక్షల లీటర్ల ఉత్పత్తి అంటే, రోజువారీగా సుమారు 15 లక్షల లీటర్ల భూగర్భ జలాలను తోడేస్తారు. దీనివల్ల ఇప్పటికే చుట్టుపక్కల గ్రామాల్లోని వ్యవసాయ బోర్లలో నీటి మట్టాలు దారుణంగా పడిపోయాయి. భవిష్యత్తులో తాగునీటికి కూడా కరవు వచ్చి, ఈ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉంది.

2. 'డిస్టిలరీ వ్యర్థాల'తో జల కాలుష్యం -- రోగాల బారిన ప్రజలు

ఇథనాల్ తయారీ ప్రక్రియలో మిగిలిపోయే వ్యర్థ రసాయన ద్రవాలు (రాజూవత్ ఔెంప్త/జుటటశ్రీబవత్ం) భూమిలోకి ఇంకిపోతుండటం వల్ల చుట్టుపక్కల బావులు, బోర్ల నీరు పూర్తిగా రంగు మారి, దుర్వాసన వస్తోంది. ఈ కలుషిత నీటిని తాగడం వల్ల స్థానికులకు కిడ్నీ వ్యాధులు, చర్మ వ్యాధులు (ఝంప్త్రవం), మరియు జీర్ణకోశ సమస్యలు వచ్చే అవకాశాలు చాలా ఎక్కువ ఉన్నాయి.

3. గాలిలో విష వాయువులు -- శ్వాసకోశ వ్యాధులు

పరిశ్రమల నుండి వచ్చే కుళ్లిన వాసన కిలోమీటర్ల దూరం వ్యాపించడంతో ప్రజలు ఇళ్లల్లో ప్రశాంతంగా జీవించలేరు, భోజనం కూడా చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. పరిశ్రమలోని బాయిలర్ల పొగగొట్టాల నుండి వచ్చే కార్బన్, సల్ఫర్ డయాక్సైడ్ మరియు సూక్ష్మ ధూళి కణాలు (పీ 2.5), 3 లక్షల లీటర్ల ఇథనాల్ ఉత్పత్తికి రోజుకి సుమారు 225 టన్నుల కార్బన్ డయాక్సైడ్ (జూ2) గాలిలో కలవడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులకు ఆస్తమా, బ్రాంకైటిస్, గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

4 శబ్ద కాలుష్యం -- రాత్రి పూట నిద్రలేని గ్రామాలు

భారీ టర్బైన్లు, క్రషింగ్ మిషన్లు, బాయిలర్లు 24 గంటలూ పనిచేయడం వల్ల నిరంతరం వచ్చే భారీ శబ్దాలతో గ్రామాల్లోని ప్రజలు, ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లలు నిద్రలేమితో మానసిక ఒత్తిడికి (ఎంజూవతీవఅంఱశీఅ) గురవుతున్నారు.

5. వ్యవసాయం, పశుగ్రాసం నాశనం

ఫ్యాక్టరీ నుండి వచ్చే బూడిద (ూంప్త) చుట్టుపక్కల ఉన్న పంట పొలాలపై పేరుకుపోవడం వల్ల పంట దిగుబడి దారుణంగా పడిపోతోంది. అభివృద్ధి పేరిట పచ్చని పంట పొలాలను శ్మశానాలుగా మార్చవద్దని సూర్యచంద్ర హెచ్చరించారు.

స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారికి, నవీన్ గారికి విన్నపం!

"ఎమ్మెల్యే శ్రీ జ్యోతుల నెహ్రూ గారికి, జ్యోతుల నవీన్ గారికి నిజంగా నీతి, నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే... ఈనెల 14న జరిగే ప్రజాభిప్రాయ సేకరణ సభకు హాజరుకావాలి. ఈ శబ్ద, వాయు, జల కాలుష్యాలపై, భూగర్భ జలాలు అడుగంటిపోవడంపై స్థానిక ప్రజల పక్షాన నిలబడి జ్యోతుల నెహ్రూ తన గళాన్ని విప్పాలి."

ఒకవేళ ఎమ్మెల్యే గారు ఈ సభకు రాకుండా మొహం చాటేసినా, లేదా పోలీసులను ఉపయోగించి ప్రజలను నిర్బంధించాలని చూసినా... ఆయన అస్పాగో పరిశ్రమ యాజమాన్యానికి పూర్తిగా అమ్ముడుపోయినట్లుగా ప్రజలు భావించాల్సి ఉంటుందని సూర్యచంద్ర స్పష్టం చేశారు. ప్రజలను చైతన్యపరిచే విధంగా మైకు ద్వారా14 తేదీన జరిగే ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభలో ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలు తెలిపే విధంగా పరిశ్రమ పరిసర గ్రామాలైన గుమ్మల్లదొడ్డి, అచ్యుతాపురం, బావాజీ పేట, వెదురుపాక గ్రామాలలో విస్తృతమైన ప్రచారం చేసే విధంగా అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించాలని కోరారు.తాను ఇప్పటికే ప్రభుత్వానికి అధికారికంగా (జుఖుప్త్ర 202607071269 ద్వారా) ఫిర్యాదు చేసినా అధికారులు మైకుల ద్వారా గ్రామాల్లో నేటి వరకు అవగాహన కల్పించకపోవడం చూస్తుంటే అధికారులు, ఎమ్మె...

# 'జగ్గంపేట సర్కిల్ పోలీసులు

**జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు"**

కాకినాడ జిల్లా,జగ్గంపేట, జూలై 11 నేటి శుభోదయ: కాకినాడ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. బిందు మాధవ్, గారి ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ (పరిపాలన) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ మరియు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీసు అధికారి శ్రీ ఏ.బి.జి. తిలక్ గారి పర్యవేక్షణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలోని జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి పోలీస్ స్టేషన్లు ప్రీ-లోక్ అదాలత్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాయి. పోలీస్ స్టేషన్ వారీగా కేసుల వివరాలు:జగ్గంపేట పోలీస్ స్టేషన్: 359 కేసులు (37 ప్రీ-లోక్ అదాలత్ కేసులు, 322 పెట్టీ కేసులు)కిర్లంపూడి పోలీస్ స్టేషన్: 143 కేసులు (38 ప్రీ-లోక్ అదాలత్ కేసులు, 105 పెట్టీ కేసులు)గండేపల్లి పోలీస్ స్టేషన్: 418 కేసులు (38 ప్రీ-లోక్ అదాలత్ కేసులు, 380 పెట్టీ కేసులు) మొత్తం గణాంకాలు:మొత్తం అడ్మిషన్లు: 103రాజీ ద్వారా పరిష్కరించిన కేసులు: 10పెట్టీ కేసులు: 807 మొత్తం కేసులు: 920ఈ సందర్భంగా పోలీసు అధికారులు, జిల్లా న్యాయ సేవా సంస్థ ప్రతినిధులు, కేసు పక్షాలు పరస్పర అంగీకారంతో వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు సహకరించారు.భవిష్యత్తులో కూడా రాజీకి అనుకూలమైన కేసులను అధిక సంఖ్యలో లోక్ అదాలత్‌కు పంపించి, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించే దిశగా జగ్గంపేట సర్కిల్ పోలీసులు కృషి కొనసాగిస్తారని అధికారులు తెలిపారు.

# శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి

**వాసంశెట్టి సుభాష్ కుటుంబం**



విజయవాడ, జూలై 11 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ కార్మిక, ఫ్యాక్టరీల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానాన్ని శనివారం సందర్శించారు.ఆలయానికి చేరుకున్న మంత్రి దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వారికి వేదాశీర్వచనం అందజేసి, అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆవురి శ్రీనివాసరావు పాల్గొన్నారు

# ఎన్యుమరేషన్ ఫారాలు అందించేందుకు ఈ నెల 14 చివరి తేదీ వియంసి కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ, జూలై 11 (నేటి శుభోదయ):- భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించడానికి ఈ నెల 14 చివరి తేదీ అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు.ఇప్పటికే ఎన్యుమరేషన్ ఫారాలు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా వాటిని పూర్తిగా నింపి, సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీూూ)కు లేదా సమీప బూత్ కేంద్రంలో ఈ నెల 14వ తేదీలోపు సమర్పించాలని సూచించారు.ఇంకా ఫారం అందని వారు తమ పరిధిలోని బీూూను లేదా సమీపంలోని ప్రత్యేక శిబిరాలు లేదా సచివాలయంలో సంప్రదించి వెంటనే ఫారం పొందాలని కోరారు. అదేవిధంగా, ఇంటి వద్దకు వచ్చిన బీూూలకు పూర్తిగా సహకరించి ఎన్యుమరేషన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రత్యేక సమగ్ర సవరణ--2026 కార్యక్రమం ద్వారా ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో కొనసాగడం లక్ష్యమని తెలిపారు. అందువల్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఓటరు ఈ నెల 14వ తేదీలోగా తమ ఎన్యుమరేషన్ ఫారాన్ని సమర్పించాలని కమిషనర్ కోరారు.

# దేవాలయ భవనాలకు ఒకే తరహా రంగులు

**నూతన లడ్డూ పోటు, అన్నదాన భవనం, మహామండపం పనులపై కీలక ఆదేశాలు జారీ చేసిన దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్**



విజయవాడ, జూలై 11 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న వివిధ ప్రతిష్టాత్మక అభివృద్ధి పనులను రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ శనివారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ధర్మకర్తలమండలి సభ్యులు, అధికారులతో కలిసి ఆయన పనుల ప్రగతిని సమీక్షించారు.పర్యటనలో భాగంగా దేవదాయ కమిషనర్ మొదట నూతన లడ్డూ పోటు భవనాన్ని సందర్శించారు. లడ్డూ పోటుకు సంబంధించిన సెల్లార్‌ను పూర్తి స్థాయిలో భక్తుల అవసరాలకు వినియోగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం నూతన అన్నదాన భవనానికి వేస్తున్న రంగులు, అక్కడ జరుగుతున్న ఫ్లోరింగ్ పనులను కమిషనర్ నిశితంగా పరిశీలించారు. మహా మండపం ఏడవ అంతస్తులోని ప్రాకార ప్రాంతాన్ని సందర్శించి, గతంలో అక్కడ వేసిన రంగుల స్థితిగతులను పరిశీలన చేసి అదే విధంగా కొత్త భవనాల రంగులు ఉండేలా రూపకల్పన చేయాలని కమిషనర్ రామచంద్ర మోహన్ ఇంజనీరింగ్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.?"ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తులకు కళ్లకు ఆహ్లాదకరంగా, మనస్సుకు ప్రశాంతతను చేకూర్చే ఆధ్యాత్మిక రంగులను ఎంపిక చేయాలని. నూతన లడ్డూ పోటు, అన్నదాన భవనం, మహామండపం,ఈ మూడు భవనాలు వేర్వేరుగా కాకుండా, ఒకే తరహా రంగులతో ఏకరూపత (ఖఅఱటశీతీఎఱఎ) కలిగి ఉండాలి. ఆలయ ప్రాంగణమంతా ఒకే ఆధ్యాత్మిక వాతావరణం ప్రతిబింబించేలా ఈ రంగుల పనులు సాగాలని. దీనికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనులను వేగంగా కొనసాగించాలి" అని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో అవ్వారు శ్రీనివాసరావు, పి. రాఘవరాజు, డిప్యూటీ ఈవో కిషోర్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి ఎల్. రమాదేవి, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్. రంగారావు, దేవస్థాన ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియ

విజయవాడ, జూలై 11 (నేటి శుభోదయ):- భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ--2026 కార్యక్రమంలో భాగంగా విజయవాడ లోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. శనివారం సాయంత్రం 4.00 గంటలకు 80-విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో మొత్తం 2,77,822 మంది ఓటర్లలో 2,77,065 మందికి (99.73%) ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, 2,17,887 ఫారాలు (78.43%) డిజిటలైజ్ చేయబడ్డాయని,81-విజయవాడ తూర్పు నియోజకవర్గంలో మొత్తం 2,69,734 మంది ఓటర్లలో 2,68,889 మందికి (99.69%) ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, 2,14,234 ఫారాలు (79.42%) డిజిటలైజ్ చేయబడ్డాయని,79-విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 2,56,980 మంది ఓటర్లలో 2,56,699 మందికి (99.89%) ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, 1,98,197 ఫారాలు (77.12%) డిజిటలైజ్ చేయబడ్డాయని,పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను త్వరితగతిన సేకరించి, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్ని ాాజు=ాలు, బీూూ సూపర్వైజర్లు, బీూూలకు ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 4.00 గంటలకు నియోజకవర్గాల వారీగా పురోగతి వివరాలను విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు.

# అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌తో కదిరి రైల్వే స్టేషన్‌కు నూతన రూపు,

**పనులు పరిశీలించిన బీజేపీ నేతలు.బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి**




అనంత పురం జూలై 11 నేటి శుభోదయ:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద కదిరి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీ ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాణ్యతలో రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద పునర్వికాసానికి ఎంపికైన ఆంధ్రప్రదేశ్‌లోని 74 రైల్వే స్టేషన్లలో కదిరి రైల్వే స్టేషన్ కూడా ఒకటని తెలిపారు. ప్రయాణికులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆధునిక సౌకర్యాలు, మెరుగైన ప్లాట్‌ఫారాలు, విశాలమైన వేచివుండే గదులు, దివ్యాంగులకు అనుకూల వసతులు, డిజిటల్ సేవలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నాయకత్వంలో భారతీయ రైల్వే వ్యవస్థ వేగంగా ఆధునికీకరణ దిశగా పయనిస్తోందని, కదిరి రైల్వే స్టేషన్ అభివృద్ధి పూర్తయిన తర్వాత ఈ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన రైల్వే సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో రాయలసీమతో పాటు కదిరి ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపు లభిస్తోందని, ప్రజలకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రానున్న రోజుల్లో కూడా కేంద్ర ప్రభుత్వం ఇదే వేగంతో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు రోద్దం ఉత్తమరెడ్డి, బూదిలి సుధర్శన్, కూటాగుళ్ల వెంకటేష్, మండల అధ్యక్షుడు రమేష్ ,వేణుగోపాల్ రెడ్డి, ఇంతియాజ్, మైనుద్దీన్ , బబుల్ రెడ్డి, బాబు, మండల, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి విస్తృత పర్యటన



ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి నిరుపేదకూ పారదర్శకంగా అందిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. సుమారు రూ. 4.38 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు మౌలిక వసతుల పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం ఆరేకోడు గ్రామంలో రూ. 2.24 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఆరేకోడు తండా నుంచి కాచిరాజుగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆరేకోడు తండా గ్రామంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిధులతో గ్రామీణుల తాగునీటి అవసరాల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఇదే వేదికపై గ్రామానికి చెందిన 26 మంది నిరుపేద నివాస రహితులకు ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. తిరుమలాయపాలెం మండలం రమణ తండా గ్రామంలో రమణతండా నుంచి ట్యాంక్ బండ్ మీదుగా ములకలపల్లి - తిరుమలాయపాలెం బీటీ రోడ్డు వరకు రూ. 1.94 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న లింక్ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని పేర్కొంటూ, మండల పరిధిలోని 19 మంది లబ్ధిదారులకు సంబంధించిన చెక్కులను అందజేశారు.

# సమంత కెరీర్ గ్రాఫ్..గ్యాప్!

ఏ మాయ చేసావే అంటూ అడుగుపెట్టిన సమంత అనతి కాలంలోనే అగ్ర హీరోయిన్‌గా ఎదిగారు. కెరీర్ ఆరంభంలో అమ్మడి ప్రయాణం ఒక ప్రభంజనంలా సాగింది. మహేష్ , పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోలందరి సరసన నటించి గోల్డెన్ లెగ్ గా పేరు తెచ్చుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ వరుస విజయాలు సాధిస్తూ సౌత్ ఇండియాలోనే అత్యధిక పారితోషికం తీసుకునే కథానాయికలలో ఒకరిగా సత్తా చాటారు. ఆ సమయంలో ఆమె కెరీర్ గ్రాఫ్ ఎదుగుతూనే ఉంది. అయితే వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు సమంత వృత్తిపరమైన వేగాన్ని ప్రభావితం చేసాయి అన్నది కాదనలేని నిజం. వివాహం తర్వాత కూడా ఆమె-రంగస్థలం-, మజిలీ, ఓ బేబీ వంటి చిత్రాలతో నటనలోని వైవిధ్యాన్ని నిరూపించు కున్నారు. కానీ వైవాహిక జీవితంలో విడిపోవడం , ఆ తర్వాతి కాలంలో ఎదురైన ఆరోగ్య సమస్యలు ఆమెను సినిమాలకు కొంతకాలం దూరం చేశాయి. మయోసైటిస్ వ్యాధి వల్ల శారీరకంగా, మానసిక సిద్ధంగా బలపడటానికి ఆమె కావాలనే సినిమాలకు సుదీర్ఘ విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన తర్వాత సమంత కేవలం వెండితెరకే పరిమితం కాకుండా డిజిటల్ మాధ్యమంపై దృష్టి సారించారు. ది ఫ్యామిలీ మ్యాన్ 2 సిరీస్‌తో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న



నిరంతరం



అమ్మడు ఆటుపై తన కెరీర్ పంథాను

మార్చుకున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథా బలమున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను ఎంచుకోవడం మొదలుపెట్టారు. యశోద, శాకుంతలం వంటి ప్రయత్నాలు ఆ కోవలోకి చెందినవే అయినా అవి ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయాయి. గత మూడేళ్ల కాలంలో సమంత కెరీర్ గ్రాఫ్‌లో స్పష్టమైన గ్యాప్ కనిపిస్తోంది. ఆమె తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ ప్రారంభించి 'మా ఇంటి బంగారం' వంటి సినిమా ఇంకా షూటింగ్ దశలోనే ఉంది. ప్రస్తుతం సమంత ఎంపిక చేసిన ప్రాజెక్టులకే మొగ్గు చూపుతున్నారు. సమంత తన వ్యక్తిగత జీవితానికి , వృత్తికి మధ్య సమతుల్యత సాధించే క్రమంలోనే ఈ స్థాయిలో గ్యాప్ తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. రాజ్ నిడిమోరుతో వివాహం తర్వాత ఆమె వ్యక్తిగత జీవితం మళ్లీ స్థిరపడినట్లు కనిపిస్తున్నా? సినీ కెరీర్ విషయంలో మాత్రం ఆమె ఇంకా పాత వైభవం కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఒకప్పుడు ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేసే స్థాయి నుండి ఇప్పుడు ఒక్క సినిమా విడుదల కోసం అభిమానులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం సమంత సెకండ్ ఇన్నింగ్స్‌లో క్వాంటిటీ కంటే క్వాలిటీ కే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె నిర్ణయాలు చెబుతున్నాయి. సామా ఆరంభంలో కమర్షియల్ స్టార్‌గా వెలిగిపోయారు. కానీ నేడు ఒక పరిణతి చెందిన నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక మార్గాన్ని నిర్మించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ గ్యాప్ తర్వాత ఆమె చేసే సినిమాలు పూర్వ వైభవాన్ని తెచ్చిపెడతాయా ? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. కెరీర్ సెకండ్ హాఫ్‌లో ఆమె తీసుకోబోయే నిర్ణయాలే భవిష్యత్తులో ఆమె స్థానాన్ని డిసైడ్ చేస్తాయన్నది కాదనలేని నిజం.

## కేన్స్ 2026 వేదికపై తారల దుమారం..

# ఈసారి ముచ్చటగా ముగ్గురు!



ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 79వ కేన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు 2026 మే నెలలో అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది భారత్ తరపున రెడ్ కార్పెట్‌పై ఎవరు మెరవబోతున్నారనే ఉత్కంఠకు తెరదించుతూ.. యువ నటి తారా సుతారియా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తన కెరీర్‌లో మొదటిసారి కేన్స్ వేదికపై అడుగుపెడుతున్న తారా.. అక్కడ తన గ్లామర్‌తో దుమారం రేపడానికి సిద్ధమవుతోంది. ఇది కేవలం తారా వ్యక్తిగత అవకాశంగా కాకుండా.. అంతర్జాతీయ స్థాయిలో భారతీయ ప్రతిభను చాటిచెప్పే మరో అద్భుతమైన ఛాన్స్ గా మారుతోంది.

తారా సుతారియా అరంగేట్రానికి ప్రధాన బలాన్ని చేకూర్చింది తను నటించిన -టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్- చిత్రం. దర్శకురాలు గీతు మోహన్ దాస్ తెరకెక్కించిన ఈ సినిమా చుట్టూ ఉన్న అంతర్జాతీయ క్రేజ్.. తారాను గ్లోబల్ ఆడియన్స్‌కు మరింత చేరువ చేసింది. ఇప్పటికే గీతు మోహన్ దాస్ వంటి ప్రతిభావంతులైన దర్శకుల నుండి ప్రశంసలు అందుకున్న తారా.. కేన్స్ వేదిక ద్వారా తన నటనా సామర్థ్యాన్ని.. ఫ్యాషన్ సెన్స్‌ను ప్రపంచానికి పరిచయం చేయబోతోంది. ప్రస్తుతం తారా చేతిలో ఉన్న అంతర్జాతీయ ప్రాజెక్టుల దృష్ట్యా.. ఈ ప్రదర్శన తారా కెరీర్‌ను మలుపు తిప్పే -స్ట్రాటజిక్ మైలురాయి-గా మారనుంది. ఈ ఏడాది కేన్స్ వేదికపై తారా సుతారియా ఒంటరిగా కాకుండా.. మరో ఇద్దరు దిగ్గజ సుందరీమణులతో కలిసి సందడి చేయబోతుండటం విశేషం. దశాబ్దాలుగా కేన్స్ రెడ్ కార్పెట్‌కు చిరునామాగా మారిన ఐశ్వర్య రాయ్ బచ్చన్ .. గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా స్థిరపడిన అలియా భట్ కూడా ఈ వేడుకలో పాల్గొనే అవకాశం ఉంది. తారా వంటి వర్ధమాన నటి.. ఐశ్వర్య - అలియా వంటి సీనియర్ తారలతో కలిసి ఒకే వేదికను షేర్ చేసుకోవడం భారతీయ సినిమా పవర్‌ను అంతర్జాతీయ స్థాయిలో చాటి చెప్పడమే అవుతుంది. ముచ్చటగా ముగ్గురు భారతీయ భామలు అక్కడ చేసే హంగామా కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.గత దశాబ్దాన్ని పరిశీలిస్తే.. కేన్స్ వేదికపై భారతీయ నటీమణుల ఆరంగేట్రం నిరంతరం కొనసాగుతూనే ఉంది. 2018లో కంగనా రనౌత్, 2019లో ప్రియాంక చోప్రా, 2023లో సారా అలీ ఖాన్, మృణాల్ ఠాకూర్ .. 2025లో అలియా భట్, జాన్వీ కపూర్ వంటి వారు తమదైన ముద్ర వేశారు. ఈ క్రమంలో 2026లో తారా సుతారియా రాక.. బాలీవుడ్ నుండి గ్లోబల్ మార్కెట్‌లోకి కొత్త తరం తారల్లో ఉత్సాహం నింపుతోంది. ఒకప్పుడు కేవలం కొద్దిమందికి మాత్రమే పరిమితమైన ఈ వేదిక.. ఇప్పుడు ప్రతిభావంతులైన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతుండటం శుభపరిణామం. ^ాశ్రీంశీ =ముు - ప్రచార చిత్రాల విషయంలో ఇచ్చిపడేసిన స్టార్ రైటర్! చివరగా.. కేన్స్ వంటి ఉత్సవాలు కేవలం సినిమా ప్రదర్శనలకు మాత్రమే పరిమితం కాకుండా.. ఒక భారీ ఫ్యాషన్ .. బిజినెస్ నెట్‌వర్కింగ్ వేదికలుగా రూపాంతరం చెందాయి. తారా సుతారియా లాంటి తారలు అంతర్జాతీయ వేదికలపై మెరిసినప్పుడు.. అది మన సినిమాల కమర్షియల్ వ్యాల్యూను పెంచడంతో పాటు అంతర్జాతీయ నిర్మాణ సంస్థలతో ఒప్పందాలకు దారితీస్తుంది. ఈ మే నెలలో కేన్స్ రెడ్ కార్పెట్‌పై తారా సుతారియా సృష్టించబోయే ఆ -గ్లామర్ మ్యాజిక్- భారతీయ చలనచిత్ర రంగానికి మరింత ప్రచారాన్ని తెస్తుందనడంలో సందేహం లేదు. ఎవరు ఈ మెరుపు తీగలు? అంటూ హాలీవుడ్ దర్శకనిర్మాతలు, హీరోలు వెతికే ఈ వేదికపై తారా కోసం కూడా ద్వారాలు తెరుచుకుంటాయేమో చూడాలి.. ఐశ్వర్యారాయ్ కి అప్పట్లో హాలీవుడ్ నుంచి ఎలాంటి అవకాశాలు వెల్లువెత్తాయో ఇప్పుడు తారా సుతారియాకూ కూడా అలానే అవకాశాలు వెల్లువెత్తే అవకాశం లేకపోలేదు.

# రాకా: బన్నీ ప్లానే వేరు..

# అప్పుడే ట్రెండ్ సెట్టర్ గా..




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి తన లుక్ తోనే సంచలనం సృష్టిస్తున్నారు. పుష్ప 2 వంటి భారీ విజయానంతరం ఆయన నుంచి వస్తున్న కొత్త ప్రాజెక్ట్ రాకా ఇప్పటికే హాట్ టాపిక్ గా మారింది. టైటిల్ పోస్టర్ విడుదలతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. రాకా ఫస్ట్ లుక్ ను సాధారణంగా విడుదల చేయకుండా, ప్రత్యేకంగా ప్లాన్ చేయడం విశేషం. పోస్టర్ లో డార్క్ అండ్ ఇంటెన్స్ కలర్ టోన్‌తో మేకర్స్ కొత్త ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు. హీరో లుక్ ను పూర్తిగా రివీల్ చేయకపోయినా, బ్యాక్ డ్రాప్ లో కనిపించే ఎలిమెంట్స్.. సినిమా భారీ యాక్షన్ డ్రామాగా ఉండబోతుందని క్లారిటీ ఇస్తున్నాయి. రాకా అనే టైటిల్ కూడా మాస్ ఫీల్ ను కలిగిస్తూ, సినిమాలో ఉన్న రగ్డ్ ఎమోషన్ ను హైలైట్ చేస్తోంది. ఇక ప్రాజెక్ట్ లో అత్యంత చర్చనీయాంశంగా మారింది అల్లు అర్జున్ లుక్. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. సినిమాలో ఆయన సగం మనిషి సగం తోడేలు తరహా గెటప్ లో కనిపించబోతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇది కేవలం మేకోవర్ మాత్రమే కాకుండా, కథలో కీలకమైన అంశంగా ఉండబోతుందని టాక్. ఆ కాన్సెప్ట్ ద్వారా దర్శకుడు అట్లీ కుమార్ మరోసారి కొత్త ప్రయోగానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. ఆ లుక్ కోసం అల్లు అర్జున్ పడుతున్న కష్టం కూడా ప్రత్యేకంగా నిలుస్తోంది. రోజూ 3 నుంచి 4 గంటల పాటు మేకప్, స్టైలింగ్, డిటైలింగ్ కోసం సమయం కేటాయిస్తున్నారని సమాచారం. ఒక భారీ హిట్ తర్వాత సాధారణంగా నటులు కంఫర్ట్ జోన్ లోకి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, అల్లు అర్జున్ మాత్రం తనను తాను కొత్తగా మలుచుకునే ప్రయత్నం చేస్తుండటం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇదే కారణంగా రాకాపై ఎక్స్పెక్టేషన్స్ మరింత పెరుగుతున్నాయి. ప్రతి సినిమాతో కొత్తగా కనిపించాలనే ఆయన ప్రయత్నం క్లియర్ గా కనిపిస్తోంది. ఇప్పటికే బన్నీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా టీమిండియా క్రికెటర్ హార్దిక్ పాండ్య.. సినిమాలోని సిగ్నేచర్ హ్యాండ్ జెస్చర్ ను రీక్రియేట్ చేయడం మరింత హైలైట్ గా మారింది. దీంతో ఫ్యాన్స్‌లో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇక నిర్మాణ పరంగా కూడా రాకా భారీ ప్రాజెక్ట్ గా రూపుదిద్దుకుంటోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్.. దాదాపు రూ.800 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఆ సినిమా, భారతీయ సినీ చరిత్రలో అత్యంత కాస్ట్లీ చిత్రాల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది.. మొత్తానికి, టైటిల్ పోస్టర్ తోనే భారీ



బజ్ సృష్టించిన రాకా, విడుదలకు ముందే ట్రెండ్ సెట్టర్ గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. బన్నీ కొత్త లుక్, అట్లీ డైరెక్షన్, భారీ బడ్జెట్ అన్నీ కలిసి సినిమాను మోస్ట్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ గా మార్చుతున్నాయి.

# స్టన్నింగ్ లుక్‌లో మెరిసిన నోరా ఫతేహి






బాలీవుడ్ డ్యాన్సింగ్ సెన్సేషన్ నోరా ఫతేహి తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. తన అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తోనే కాకుండా, బోల్డ్ అండ్ గ్లామరస్ ఫ్యాషన్ సెన్స్‌తో కూడా నోరా ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటుంది. ఈసారి బ్లాక్ కలర్ షార్ట్ డ్రెస్సులో ఆమె ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఫిదా చేస్తున్నాయి. అందానికే అందం అనేంతగా ఆమె ఈ ఫొటోల్లో మెరిసిపోతోంది. నోరా ఫతేహి తాజాగా పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తుంటే, ఆమె అందం మునుపటి కంటే రెట్టింపు అయినట్లు అనిపిస్తోంది. బ్లాక్ కలర్ డారెన్ షార్ట్ డ్రెస్సులో ఆమె అత్యంత ఆకర్షణీయంగా కనిపించింది. ఆ డ్రెస్సుపై ఉన్న స్టైలిష్ జాకెట్, దానికి తగ్గట్టుగా వేసుకున్న చైన్ నెక్లెస్ ఆమె లుక్‌ను మరింత ఎలివేట్ చేశాయి. కుర్చీపై కూర్చుని ఆమె ఇచ్చిన బోల్డ్ అండ్ గ్లామరస్ పోజులు కుర్రకారును కట్టిపడేస్తున్నాయి. ఈ ఫోటోషూట్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్‌గా మారింది. నోరా ఫతేహి అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది ఆమె అదిరే డ్యాన్స్ మూవ్స్. కానీ, కేవలం డ్యాన్స్ మాత్రమే కాదు, ఫ్యాషన్ ప్రపంచంలోనూ ఆమె తనదైన ముద్ర వేసింది. తరచుగా ట్రెండీ అవుట్‌ఫిట్స్, టైట్ ఫిట్టింగ్ దుస్తులలో, ముఖ్యంగా బోల్డ్ బ్లాక్ డ్రెస్సులలో ఫోటోలను పంచుకుంటూ వైరల్ అవుతుంటారు. ఇక ఆమె ఫ్యాషన్ సెన్స్ ఎప్పుడూ కొత్తగా, స్టైలిష్‌గా ఉంటుంది. అందుకే ఫ్యాషన్ ప్రియులు కూడా ఆమెను ఫాలో అవుతుంటారు. నోరా ఫతేహి తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. 'బాహుబలి' చిత్రంలోని 'మనోహరి' పాటతో ఆమె తెలుగులో భారీ పాపులారిటీ సంపాదించుకున్నారు. ఆ పాటలో ఆమె చూపిన అందచందాలు, డ్యాన్స్ మూవ్స్ ఇప్పటికీ ప్రేక్షకుల మనస్సుల్లో నిలిచిపోయాయి. అలాగే 'టెంపర్' వంటి చిత్రాలలో కూడా ఐటెం సాంగ్స్‌తో అలరించారు. ఇక తెలుగులో ఆమెకు ఉన్న క్రేజ్ కారణంగా, ఆమె పెట్టే ప్రతి పోస్ట్ కూడా ఇక్కడా వైరల్ అవుతూ ఉంటుంది. నోరా పర్ఫెక్ట్ ఫిగర్ మరియు మెరిసే చర్మం ఎప్పుడూ చర్చనీయాంశమవుతుంటాయి. దీని వెనుక ఆమె చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. సమాచారం ప్రకారం, నోరా తన చర్మ సంరక్షణలో మొరాకన్ ఉత్పత్తులను, ముఖ్యంగా



'×ఓఅశ్రీ' బ్రాండ్ ను ఇష్టపడతారు. అలాగే, స్కిన్ టైటనింగ్ కోసం లేజర్ పరికరాలను కూడా ఉపయోగిస్తారని అంటుంటారు. ఇక ఆమె ఫిట్‌నెస్ ఫ్రీక్ అని, రోజూ కఠినమైన వ్యాయామాలు చేస్తారని తెలుస్తోంది. ఈ క్రమశిక్షణే ఆమెను ఇంత గ్లామరస్‌గా ఉంచుతోంది. మొత్తానికి, నోరా ఫతేహి తాజా ఫోటోషూట్‌తో మరోసారి తన గ్లామర్ పవర్ చూపించారు. డ్యాన్స్, ఫ్యాషన్ రెండింటిలోనూ అదరగొడుతూ, ఆమె కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. ఆమె రాబోయే ప్రాజెక్టుల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఒకే సినిమాతో యూనివర్స్ బిల్డ్..

# మిరాయ్2 పై భారీ ప్లాన్!



టాలీవుడ్‌లో రీసెంట్ గా వచ్చిన పాన్ ఇండియా హిట్స్‌లో మిరాయ్ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన ఈ సినిమా, ఇప్పుడు అవార్డ్స్ సర్క్యూట్‌లో కూడా అదే జోరు కొనసాగిస్తూ వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా గద్దర్ తెలంగాణ అవార్డ్స్, ×చీజూ అవార్డ్స్2026లో సాధించిన విజయాలు, ఈ సినిమాకు ఉన్న టెక్నికల్ స్ట్రెంగ్త్‌ను మరోసారి రుజువు చేశాయి. గ్రాండ్ విజువల్స్, హై ఎండ్ ఎఫీశ, కచ్చితమైన ఎగ్జిక్యూషన్ ఇవన్నీ కలిపి ఈ సినిమాను కేవలం కమర్షియల్ హిట్‌గా కాకుండా క్రిటికల్‌గా కూడా నిలబెట్టాయి.ఈ సక్సెస్ కు మెయిన్ రీజన్ డైరెక్టర్ కార్తిక్ ఘట్టమనేని విజన్. విజువల్ నెరేషన్‌లో కొత్తదనం తీసుకురావడం, కథను గ్రాండ్ స్కేల్‌లో ప్రెజెంట్ చేయడం ద్వారా ఆయన టెక్నికల్ బ్రిలియన్స్‌ను చూపించారు. సినిమాటోగ్రఫీ నుండి వీఎఫ్ఎక్స్ వరకు ప్రతి అంశంలో ఉన్న క్వాలిటీ, మిరాయ్‌ను టెక్నికల్‌గా స్టాండౌట్ ఫిల్మ్‌గా మార్చింది. అదే సమయంలో, రూటెడ్ స్టోరీ టెల్లింగ్‌తో కమర్షియల్ ఎలిమెంట్స్‌ను బ్యాలెన్స్ చేయడం ఈ సినిమాను విస్తృత ఆడియన్స్‌కు చేరువ చేసింది. పాన్ ఇండియా స్థాయిలో మిరాయ్ సాధించిన సక్సెస్ కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తెలుగు మాత్రమే కాకుండా ఇతర భాషల్లో విడుదలైన డబ్బింగ్ వెర్షన్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోవడం, ఈ సినిమాకు ఉన్న యూనివర్సల్ అప్పీల్‌ను చూపిస్తోంది. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో పెరుగుతున్న టాలీవుడ్ సినిమాల ప్రభావంలో మిరాయ్ కూడా కీలక పాత్ర పోషించింది. ఈ క్రమంలో హీరో తేజ సజ్జ బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంటున్నారు. యంగ్ హీరోగా పాన్ ఇండియా బ్రాండ్‌ను నిర్మించుకుంటూ, నార్త్ మార్కెట్‌లో కూడా స్ట్రాంగ్ ప్రెజెన్స్ సాధించడం ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా మారింది. ఇండస్ట్రీ ట్రెండ్ పరంగా చూస్తే, మిరాయ్ విజయం సౌత్ డామినేషన్ నెరేటివ్ ను మరింత బలపరుస్తోంది. క్వాలిటీ కంటెంట్, హై ప్రొడక్షన్ వాల్యూస్ ఉంటే భాషా అడ్డంకులు ఉండవన్న



విషయాన్ని ఈ సినిమా వ ం ం ో ∩ా రి నిరూపించింది. అంతేకాకుండా, మల్టీ లాంగ్వేజ్ రిలీజ్ ద్వారా ఇండియన్ సినిమాలు గ్లోబల్ మార్కెట్ వైపు వేగంగా అడుగులు వేస్తున్న దిశలో కూడా మిరాయ్ ఒక ఉదాహరణగా నిలిచింది. ఈ అన్ని విజయాల మధ్య ఇప్పుడు ప్రధానంగా దృష్టి ఆకర్షిస్తున్నది ఫ్రాంచైజ్ బిల్డింగ్. మిరాయ్ ను కేవలం ఒక సినిమాగా కాకుండా, లాంగ్ టర్మ్ ఫ్రాంచైజ్‌గా డెవలప్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు ఇండస్ట్రీలో బలమైన టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మిరాయ్ పార్ట్2 ప్రీ ప్రొడక్షన్ దశలో ఉండగా, సీక్వెల్‌ను మరింత గ్రాండ్‌గా, విస్తృతమైన యూనివర్స్‌తో తీసుకురావాలనే ఆలోచనలో టీమ్ ఉందని సమాచారం. కథా పరంగా, విజువల్ స్కేల్ పరంగా, అలాగే క్యారెక్టర్ ఎక్స్‌పాన్షన్ పరంగా కూడా మిరాయ్2 మరింత యాంబిషియస్ గా ఉండబోతోందని అంచనాలు పెరుగుతున్నాయి.దీంతో ఇప్పుడందరి దృష్టి మిరాయ్2 పై ఉండగా, ఈ ఫ్రాంచైజ్ ఎంత దూరం వెళ్తుందో అనేది ఆసక్తికరంగా మారింది.

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA SAI,ANANTHAUR,ANDHPRADESH-515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANAN THAUR, ANDHRAPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016